https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే చాటింపు

సారథ్యంలో

తెలంగాణ దిన పత్రిక



హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 36 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ గురువారం,నవంబర్,5, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం..

‘అగ్నివీర్’ సేవ కాలపరిమితి పెంపు



న్యూఢిల్లీ,నవంబర్,04 :భారత సాయుధ బలగాల్లో నియామకాల కోసం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకంలో కేంద్ర ప్రభుత్వం కీలక సవరణలు చేసింది. అగ్నివీరుల సేవ కాలపరిమితిని పెంచుతూ రక్షణ శాఖ, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్కి లక ప్రకటన విడుదల చేశారు. వాస్తవానికి నిబంధనల ప్రకారం అగ్నివీరుల కాలపరిమితి 4 ఏళ్లు మాత్రమే ఉండగా, నూతన నిర్ణయం ప్రకారం 4 ఏళ్ల సేవలు పూర్తిచేసుకున్న వారిలో 75 శాతం మందికి అదనంగా మరో 2 సంవత్సరాల పాటు సేవలను పొడిగించనున్నారు. దీంతో వారి మొత్తం సర్వీసు కాలం 6 ఏళ్లకు చేరుతుంది. ఈ అదనపు రెండేళ్ల సర్వీసును ఎంచుకోవడం పూర్తిగా అభ్యర్థుల స్వచ్ఛంద నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. అదనంగా 2 ఏళ్ల సర్వీసు అందించే అగ్నివీరులకు మరింత మెరుగైన జీతభత్యాలు అందజేయనున్నట్లుగా అధికారులు తెలిపారు. అంతేకాకుండా, ఈ ఆరేళ్ల కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న అగ్నివీరుల పనితీరును అంచనా వేసి, మెరిట్ ఆధారంగా సాయుధ బలగాల్లో శాశ్వత ప్రాతిపదికన నియమించే అవకాశాన్ని కూడా కల్పించనున్నారు. కాగా, ప్రతి బ్యాచ్ నుంచి 25 శాతం మందిని 4 ఏళ్ల వ్యవధి ముగియగానే నేరుగా రెగ్యులర్ బలగాల్లోకి తీసుకునే ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అగ్నిపథ్ పథకంపై వచ్చిన ఫీడ్బ్యాక్, ఆర్మీ అవసరాలు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా కేంద్ర రక్షణ శాఖ తెలిపింది.

తెలంగాణను గ్లోబల్ టెక్నాలజీ హబ్గా

తీర్చిదిద్దడమే లక్ష్యం: భట్టి



హైదరాబాద్, నవంబరు 4 తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో డీప్టెక్, సాంకేతిక ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. బుధవారం బేగంపేట ఐటీసీ కాకతీయ హోటల్లో వేడుకలు, తెలంగాణ డీప్టెక్ లీడర్షిప్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టి విక్రమార్క హాజరై, మాట్లాడారు. పరిశోధనలు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే ఉత్పత్తులుగా మారాలని మార్గనిర్దేశం చేశారు. డీప్టెక్ అభివృద్ధికి హైదరాబాద్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని భట్టి విక్రమార్క వెల్లడించారు. సాఫ్ట్వేర్, ఫార్మా, బయోటెక్, ఏరోస్పేస్ రంగాల సమన్వయంతో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు, పరిశోధకులు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు.యువ స్టార్టప్లకు ఉమ్మడి పరీక్షా కేంద్రాలు, సులభతర ధ్రువీకరణ విధానాలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం, పరిశ్రమలు అండగా నిలవాలని అన్నారు. విజయవంతమైన ప్రయోగాలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. వైద్య రంగంలో వ్యాధులను ముందుగానే గుర్తించే ఆధునిక సాంకేతికపరికరాలు అందుబాటులోకి రావాలని భట్టి విక్రమార్క అభిలాషించారు. రైతులకు తక్కువ ఖర్చుతో ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. సాంకేతిక ఉత్పత్తుల రూపకల్పన దశ నుంచేసామాన్యులకు అందుబాటులోని ధరలను దృష్టిలో పెట్టుకోవాలని పేర్కొన్నారు. డీప్టెక్ రంగం ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పాదకత పెంపునకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడాలని సూచించారు. ఆవిష్కరణల ఫలితాలు ప్రజల ఆదాయా ల పెరుగుదల, మెరుగైన ప్రభుత్వ సేవలు, ఉపాధి అవకాశాల రూపంలో కనిపించాలని,భారతీయ ఆలోచనలు, ఆవిష్కరణలు ప్రపంచస్థాయి పారిశ్రామిక సంస్థలుగా ఎదగాలని భట్టి విక్రమార్క ఆకాంక్షించారు.

‘మురసు’ తుపాను ఎఫెక్ట్:

భద్రాద్రి జిల్లాలో కుండపోత వర్షాలు

భద్రాద్రి:బంగాళాఖాతంలో ఏర్పడి తీరం దాటిన ‘మురసు’ తుపాను ప్రభావంతో తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెంజిల్లా వ్యాప్తంగా ఎడతెరిపిలేని కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా రికార్డు స్థాయిలో వర్షపాతంనమోదైందని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా అశ్వారావుపేట మండలంలో అత్యధికంగా 27.6 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదు కాగా, మల్కారంలో 18.8 సెం.మీ, అంకం పాలెంలో 17.5 సెం.మీ, ములకలపల్లిలో 14.8 సెం.మీ మేర వర్షపా తం నమోదైంది.ఎడతెగని భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమ యమ య్యాయి. వాగులు, వంకలు ఉధృతంగా పొంగిపొర్లు తుండటం తో పలుగ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేలాది ఎకరాల్లో సాగు చేసిన వరి,పత్తి, మిరప తదితర పంటలు వరదనీటిలో మునిగి పోవడం తో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద ఉధృతి పె



రిగేఅవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమై, లోతట్టు ప్రాంతా లసురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేశారు.

మణుగూరు డిపో మహిళా కండక్టర్ ప్రవళిక మృతి..

బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం: మంత్రి పొన్నం



హైదరాబాద్, నవంబర్ 04: తీవ్ర గాయాలతో నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మణుగూరు డిపో మహిళా కండక్టర్ ప్రవళిక మృతి చెందడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మృతి తనను తీవ్రంగా కలచివేసిం దని అన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం, ఆర్టీసీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రవళిక ఆరోగ్యం మెరుగుపడి తిరిగి కోలుకొని వస్తారని ఆశించామని పేర్కొన్నారు. అయితే ఆమె మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఇటీవల ప్రయాణికులతో జరిగిన వివాదంలో ప్రవళిక బస్సు టైర్ల కింద పడి తీవ్రంగా గాయపడింది. దీంతో మెరుగైన వైద్యం కోసం ఆమెను హైదరాబాద్ తరలించారు. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రవళిక మంగళవారం రాత్రి మరణించింది. ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్న ఆమెను మంత్రి పొన్నం ప్రభాకర్తోపాటు ఆర్టీసీ ఉన్నతాధి కారులు పరామర్శించిన సంగతి తెలిసిందే.

అక్టోబర్ 25వ తేదీన మణుగూరు నుంచి భద్రాచలం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మహిళా కం డక్టర్ జి. ప్రవళికతో ప్రయాణికురాలు ఘర్షణకు దిగింది. ఈ క్రమంలో బస్సులో నుంచి కండక్టర్ను కిందకు తోసేందింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ఆమెను హైదరాబాద్ తరలించి.. చికిత్స అందిస్తు న్నారు. గత 10 రోజులుగా ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది.

ఢిల్లీ నాయకుల ముందు

రాష్ట్ర నేతలు వణికిపోతున్నారు: కేటీఆర్

- కాంగ్రెస్, బీజేపీలపై కేటీఆర్ ఘాటు విమర్శలు- కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ, బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు- తెలంగాణకు కేంద్రం ఏం ఇచ్చిందని అమిత్ షాను ప్రశ్నించిన కేటీఆర్ - రేవంత్రెడ్డి ఢిల్లీ పర్యటనలపై విమర్శలు

హైదరాబాద్,నవంబర్,04 :కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణకు అన్యాయం చేస్తున్న పార్టీలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అమిత్ షా హైదరాబాద్కు వస్తే బండి సంజయ్ బాడీగార్డ్లా వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని పక్కకు నెట్టేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దని హితవు పలికారు. తనకంటే చిన్నవాడైన అమిత్ షాకు రాంచందర్రావు కాళ్లకు నమస్కరించడమేంటని ప్రశ్నించారు. అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయారని, రాష్ట్రానికి ఏం ఇచ్చారని కేటీఆర్ నిలదీశారు. ఒక్క మెట్రో ప్రాజెక్టు, జాతీయ ప్రాజెక్టు లేదా విద్యాసంస్థనైనా మంజూరు చేశారా అని ప్రశ్నించారు. రేవంత్రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసమే తావత్రయపడుతున్నారని విమర్శించారు. వారానికి రెండుసార్లు ఢిల్లీకి వెళుతూ ఆయన ‘ఈఎంఐ ముఖ్యమంత్రి’గా మారిపోయారని ఎద్దేవా చేశారు. అడవులు నరికే వీరప్పన్ను అటవీశాఖ మంత్రిని చేసినట్లుగా.. భూములు అమ్మే బ్రోకర్ను ముఖ్యమంత్రిని చేస్తే ఎలా ఉంటుందో అలా ఉందని రేవంత్రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.



ఈసీ చట్టంలోని ‘సెక్షన్-16’పై సవాలు..

కేంద్రాన్ని వివరణ కోరిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,నవంబర్,04 :ముఖ్య ఎన్నికల కమిషనర్ , ఇతర ఎన్నికల కమిషనర్ల కి వారి అధికారిక విధుల నిర్వహణలో తీసుకునే నిర్ణయాలు, చేసిన పనులపై సివిల్, క్రిమినల్ విచారణల నుంచి జీవితకాల రక్షణ కల్పించే చట్టపరమైన నిబంధనపై భారత సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించింది. ముఖ్య ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం – 2023లోని సెక్షన్ 16 రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను స్వీకరించిన చీఫ్ జస్టిస్ ధర్మాసనం దీనిపై స్పందిం చాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో పాటు భారత ఎన్నికల సంఘానికి కూడా నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్గా మారింది.

అయితే, 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త చట్టంలోని సెక్షన్ 16ప్రకారం బాధ్యతల్లో ఉన్న, పదవీ విరమణ పొందిన సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్లు తమ అధికారిక విధుల నిర్వహణలో చేసిన ఏ చర్యపైనా ఎలాంటి సివిల్, క్రిమినల్ న్యాయస్థానాల్లో విచారణ జర పడానికి వీల్లేదు. ఈ క్రమంలోనే రాజ్యాంగంలోని ఆర్టికల్-14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే అనే ప్రాథ మిక సూత్రానికి ఈ నిబంధన విరుద్ధం గా ఉందనేది పిటిషనర్ల ప్రధానం గా వాదిస్తున్నారు. భారతదేశంలో రాష్ట్రపతులు,గవర్నర్లు, న్యాయమూర్తులకు సైతం పరిమితంగా, పదవీకాలంలో మాత్రమే రక్షణలు ఉంటాయని,కానీఎన్ని కల



కమిషనర్లకు నిరవధికంగా జీవితకాలం విచారణ నుంచి మినహాయింపు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్లలో పేర్కొన్నారు. వ్యవస్థాగత స్వతంత్రత పేరుతో ఈ స్థాయిలో రక్షణ కల్పించడం వల్ల జవాబుదారీతనంలోపిస్తుందని పిటిషనర్లు అత్యున్నతన్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.పటిషనర్ల అభ్యంతరాలను పరిశీలించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. ఈవ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం,భారత ఎన్నికల సంఘం తమ కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

ఏడాది లోపే బీజేపీ ప్రభుత్వం

కూలిపోతుంది: రాహుల్ గాంధీ

పంజాబ్: మూడేళ్లలో మాదకద్రవ్యాలను నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటనపై లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పంజాబ్లోని సంగ్రూర్లో నిర్వహించిన ‘ఇన్సాఫ్ ర్యాలీ’లో ఆయన ప్రసంగిస్తూ.. “మూడేళ్ల గడువు గురించి అమిత్ షా మాట్లాడుతున్నారు, కానీ నా అంచనా ప్రకారం ఏడాది లోపే ఈ కేంద్ర ప్రభుత్వం కూలిపోతుంది. అప్పటికి ఆయన హోంమంత్రిగా కూడా ఉండకపోవచ్చు” అని వ్యాఖ్యానించారు. గుజరాత్లోని అదానీ పోర్టులో వేల కిలోల హెరాయిన్, డ్రగ్స్ పట్టుబడిన ఘటనలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకుందో దేశ ప్రజలకు చెప్పాలని రాహుల్ సూటిగా ప్రశ్నించారు.దేశంలో శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతిక హక్కు కేంద్ర హోంమంత్రికి లేదని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు.

జైళ్లలోనే గ్యాంగ్స్టర్లకు రక్షణ కల్పిస్తూ వారికి కొమ్ముకాస్తున్నారని, ఈ విషయం దేశం మొత్తానికి తెలుసని ఆరోపించారు. మాదకద్రవ్యాల నివారణ, చట్టం గురించి మాట్లాడే ముందు మణిపూర్లో జరుగుతున్న హింస, శాంతిభద్రతల వైఫల్యంపై సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.



హైదరాబాద్లో ఇద్దరి మహిళల దారుణ హత్య

హైదరాబాద్, నవంబరు 4: హైదరాబాద్లోని మీర్పేట్లో ఇద్దరు మహిళలను ఓ వ్యక్తి అత్యంత దారుణంగా చంపేశాడు. ఈ డబుల్ మర్డర్స్ స్థానికంగా కలకలం సృష్టించాయి. కుటుంబ కలహాల కారణంగానే కుటుంబంలోని ఇద్దరు మహిళలపై అల్లుడు సిద్ధిక్ కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి హత్య చేశాడు. మృతిచెందిన వారిలో బి. నిరంజన్ (అత్త), యూసుఫ్ బావమరిది భార్య రేష్మ ఉన్నారు. సిద్ధిక్తో తమకు ప్రాణహాని ఉందని తమకు రక్షణ కల్పించాలని ఈరోజు (బుధవారం) ఉదయం మీర్పేట్ పోలీసులను బాధిత కుటుంబం ఆశ్రయించిన విషయం తెలిసిందే. తమ ఫ్యామిలీకి రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని బాధితులు ఆరోపిస్తున్నారు. మహిళలను చంపేసిన అనంతరం సిద్ధిక్ ఘటనా స్థలం నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.
ఈ హత్యలకు గల కారణాలపై పోలీసులు ఆరా స్తున్నారు. సిద్ధిక్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

టిటిడి ఆధ్వర్యంలో డిసెంబర్10న జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు

ఈనెల 30వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చు



హైదరాబాద్, నవంబర్4, డీకే చాటింపు:- తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషద్ హైదరాబాద్ ఆధ్వర్యంలో డిసెంబర్ 20న మార్గశిర శుద్ధ ఏకాదశి గీతాజయంతి పురస్కరించుకొని భగవద్గీత శ్లోకాలు కంఠస్థ పోటీలు సందర్భంగా డిసెంబర్10వ తేదీన రంగారెడ్డి జిల్లా స్థాయి పోటీలకు సంబంధించిన బ్రోచర్ ను శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ (అబ్దుల్లాపూర్ మెట్ మండలం మన్నెగూడ) నందు ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిటిడి హిందూధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ హరినాథ్ గూడూరు, టిటిడి హిందూధర్మ ప్రచార పరిషత్ సభ్యులు శ్రీమాన్ సురేందర్, శ్రీమాన్ టి పురుషోత్తమ్ అయ్యళ్వార్, శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ మొదటి గ్రూప్ -6 వరగతి నుండి 9 వ తరగతి విద్యార్థులు -6 వ అధ్యాయము ద్వితీయ గ్రూప్ -10 వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ -18 వ అధ్యాయము. తృతీయ గ్రూప్ -18 సంవత్సరాలనుండి 45 సంవత్సరాల వరకు - నిత్యజీవితంలో భగవద్గీత వక్తృత్వ పోటీ ప్రతి గ్రూప్ నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వబడును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్హత ఆసక్తి కల్గిన విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంచి కార్యక్రమానికి తమ పాఠశాల వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనుచున్న పాఠశాలలకు హృదయ పూర్వక ఆహ్వానం పలుకుతున్నాం అన్నారు. టిటిడి, హెచ్డిపిపి సభ్యులు సురేందర్ మాట్లాడుతూ ఈ నెల ఆఖరు వరకు పేర్లు నమోదు చేసుకోవాలి అన్నారు. మరిన్ని వివరాలకోసం 9848330225, 903085 0336, 9493830225 నెంబర్లలో సంప్రదించవచ్చు అని తెలియజేశారు.

కల్ట్ సినిమా విజయంపై నటుడు వివేక్ (టోనీ)కి

శుభాకాంక్షలు తెలిపిన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి..

ఎల్బీనగర్,(డీకే చాటింపు)గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని పిడబ్ల్యూ కాలనీకి చెందిన ఆత్మీయ సోదరుడు వివేక్ (టోనీ) ఇటీవల విడుదలైన 'కల్ట్' సినిమాలో అద్భుతమైన పాత్రను పోషించి, తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు, సినిమా ఘనవిజయం సాధించిన సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి వివేక్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివేక్ సినిమా రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, తన ప్రతిభతో ప్రేక్షకుల మన్ననలు పొందుతూ భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన చిత్రాల్లో నటించి విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. మన ప్రాంతానికి చెందిన యువకులు వివిధ రంగాల్లో ప్రతిభను చాటుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఎంతో ఆనందకరమని, వివేక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు



లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి కోటి పరిహారం చెల్లించాలి

గన్ పార్క్ వద్ద టీయూ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా

(డీకే చాటింపు,హైదరాబాద్): తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం పట్ల ప్రభుత్వం తీవ్ర అలసత్వం వహిస్తోందని విమర్శిస్తూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరా బాద్ అసెంబ్లీ ఎదుట గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద ఉద్యమకారులు నిరసన ధర్నా నిర్వహించారు. జనగామ జిల్లా కొన్నే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ ఇటీవల ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘోర సంఘటనకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని టీయూ జేఏసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.టీయూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు నేడు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి రావడం అత్యంత విచారకరమన్నారు. లక్ష్మణ్ గౌడ్ ఆత్మహత్యకు బాధ్యత వహిస్తూ ఆయన కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ. 1 కోటి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమకారుల గుర్తింపు వివరాల నమోదు కోసం 'ఉద్యమకారుల యాప్'ను వెంటనే ప్రారంభించా లని, రాబోయే డిసెంబర్ 9 నాటికి అర్హులైన ఉద్యమకారులం దరికీ తెలం గాణ ఉద్యమ ఫలాలు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో టీయూ జేఏసీ రాష్ట్ర నాయకులు అస్వర్ పటేల్, అనుముల రవీందర్, మోత్కూరు మల్లేష్, జి. యాదగిరి, రాజుగౌడ్, అంకం సతీష్, శ్రీశైలం, జాంబవ్, కృష్ణ, గిరి, రాజయ్య, అమరేందర్ గౌడ్, వి. అరుణ, లావణ్య, విజయలక్ష్మి, పుట్ట రంజిత్, అమృత్ తో పాటు పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

దండారి దర్బార్ ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య...



బెల్లంపల్లి (డికే చాటింపు)కాసిపేట మండలంలోని దేవాపూర్ సల్వల వాగు ప్రాంతంలో నిర్వహించిన సంప్రదాయబద్ధమైన దండారి దర్బార్ ఉత్సవాల్లో బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య పాల్గొని, ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతి,కళా వైభవాన్ని ఆదివాసి సోదరులతో కలిసి ఉత్సవాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ సిమెంట్ కంపెనీ అధ్యక్షులు సత్యారాజ్,ఆదివాసి నాయకులు అనంతరాం, మండల అధ్యక్షులు రమణారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మంత్రి పొంగులేటికి ఉప్పల్ ఎమ్మెల్యే విజ్ఞప్తులు



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా(డీకే చాటింపు): ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం కలిసి తన నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం పలు విజ్ఞప్తులు చేశారు. కాప్రా, ఉప్పల్‌లో కొత్త తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం, కాప్రాలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌కి సొంత భవనం, ఉప్పల్ భగాయత్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మించాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యమని చెప్పారు. కాప్రా, ఉప్పల్ ప్రాంతాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న తహసీల్దార్ ఆఫీసులు చాలా ఏళ్ల కిందట నిర్మించిన పాత భవనాల్లో ఉండటంతో వాటి స్థానంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన నూతన కార్యాలయ భవనాలను నిర్మించాలన్నారు. అదేవిధంగా కాప్రా ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్నందున ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సౌకర్యార్థం కాప్రాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవనం నిర్మించి శాశ్వత కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఉప్పల్ భగాయత్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టాలని, ఇందుకోసం అవసరమైన స్థలాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి గురువారం లోగా తహసీల్దార్ ద్వారా స్థల పరిశీలన చేయిస్తామని హామీ ఇచ్చారు. ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజలకు పరిపాలనా సేవలను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

భూ వినియోగ మార్పులకు త్వరితగతిన

అనుమతులు ఇవ్వాలి

హెచ్ఎండిఏ ఎండీకి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినతి



ఎల్బీనగర్, (డీకే చాటింపు) ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో భూ వినియోగ మార్పులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈరోజు హెచ్ఎండిఏ ఎండీ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో గతంలో ఓపెన్ స్పేస్, కన్జర్వేషన్, ఇండస్ట్రియల్, మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లుగా కేటాయించిన భూములను నివాస ప్రాంతాలుగా మార్చాలని ప్రతిపాదనలు సమర్పించారు.ఇందుకు సంబంధించిన అన్ని అవసరమైన పత్రాలను గతంలోనే ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. గతంలో ఇండస్ట్రియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌గా మార్చేందుకు జీవో జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, 3 సంవత్సరాలు గడుస్తున్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో ఆ ప్రక్రియను నిలిపివేసిందని విమర్శించారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న భూ వినియోగ మార్పులకు త్వరగా ఆమోదం తెలిపి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.దానిలో భాగంగా ముసాయిదా భూ వినియోగ మార్పు -- 1

బండ్లగూడ (గ్రామం) ఆనంద్ నగర్ మరియు గోపాలకృష్ణపురంలో సర్వే నం.40/, 41 మరియు 37లోని కొంత భాగం ప్రస్తుతం ఓపెన్ స్పేస్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు -- 2

ఫతుల్లాగూడ (గ్రామం), మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ మరియు ధనలక్ష్మి నగర్లో సర్వే నం. 51/ మరియు 52/లోని స్థలం ప్రస్తుతం ఓపెన్ స్పేస్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు -- 3

కర్మన్ఘాట్ (గ్రామం), మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, తపోవన్ కాలనీలలో సర్వే నంబర్లు 305, 306, 307, 308, 309, 310లోని స్థలం ప్రస్తుతం తయారీ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు -- 4

కోత్తపేట (గ్రామం), మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని రామలింగేశ్వర కాలనీలో సర్వే నంబర్లు 102, 06, 107, 108, 109, 115, 116, 118, 119, 120, 121, 122లోని స్థలం ప్రస్తుతం ఓపెన్ స్పేస్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు -- 5

లింగోజిగూడ (గ్రామం), మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, తపోవన్ కాలనీలలో సర్వే నంబర్లు 25, 26, 27, 28, 29, 30, 64, 65, 66 మరియు 71 నుండి 79 వరకు గల స్థలం ప్రస్తుతం తయారీ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు -- 6

నాగోల్ (గ్రామం), మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని సాయినగర్ కాలనీ, అరుణోదయ కాలనీ, కో-ఆపరేటివ్ సొసైటీ కాలనీలలో సర్వే నంబర్లు 96 మరియు 98లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు -- 7

బండ్లగూడ (గ్రామం), మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఆనంద్ నగర్, గోపాలకృష్ణపురంలో సర్వే నంబర్లు 6, 7, 8, 9,ా 11, 15, 16, 17, 46, 47, 57, 58, 61, 62 మరియు 63లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు -- 8

హయత్‌నగర్ (గ్రామం), మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని వినాయక్ నగర్ కాలనీ, కొలన్ శివారెడ్డి నగర్లో సర్వే నంబర్లు 210 మరియు 215లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు -- 9

బాగ్ హయత్‌నగర్ (గ్రామం), మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో సర్వే నం. 97లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు -- 10

హయత్‌నగర్ (గ్రామం), మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని బి.సి. కాలనీలో సర్వే నం. 195/2లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది. దీనిని నివాన వినియోగంగా మార్చాలని ప్రతిపాదించడమైనది.అదేవిధంగా బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రజలకు అవసరమైన పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆటస్థలాలు, కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధికి వెంటనే పరిపాలనాపరమైన, ఆర్థిక అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు.ఈ సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం జరిగితే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు.దీనిపై హెచ్ఎండిఏ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అంశాలను పరిశీలించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, కొత్త భాస్కర్ గౌడ్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులో బయో మైనింగ్ ను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశం

రోడ్లపై పశువులను వదిలితే కేసులు పెట్టండి



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 04 (డీకే చాటింపు): ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నాగారం శివారులోని డంపింగ్ యార్డును కలెక్టర్ బుధవారం సందర్శిం చారు. డంపింగ్ యార్డులో బయో మైనింగ్ ను వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదే శించారు.నగర పాలక సంస్థ పరిధిలో రోజు వారీగా ఇంటింటికి తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరు ను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు.చెత్తనుఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ,ఎరువులు, ఇతర అవసరాల వినియోగంకోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానా న్ని పరిశీలించి, వివరా లు అడిగి తెలుసు కున్నారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు.ప్రతి రోజు సగటున 600 మెట్రిక్ టన్నుల చెత్తను బయో మైనింగ్ జరుపుతుం డగా, దానిని వెయ్యి మెట్రిక్ టన్నులకు పెంచాలని కలెక్టర్ సూచించారు. డంపింగ్ యార్డు ప్రాంతంలో ఖాళీ స్థలాలను గుర్తించివిరివిగా మొక్క లు నాటివాటిని సంర క్షించాలని, పచ్చదనం పెంపొందించాలని అన్నారు.డంపింగ్ యార్డు ప్రాంతం అంతా కవర్ అయ్యేలా సోలార్ ప్యానెల్స్ తో పనిచేసేసీ.సీ కెమెరా లను ఏర్పాటు చేయా లని, వ్యర్థాల శు ద్ధి ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. డంపింగ్ యార్డు ప్రదేశంలోని రోడ్డుకు ఆనుకుని ఇరువైపులా వ్యర్థాలను పోగు చేయకుండా దూరంగా తరలిం చాలని అన్నారు. రోడ్లపై ఎక్కడబడితే అక్కడ పశువులు సంచరించకుండా తక్షణచర్యలు చేపట్టా లని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. డంపింగ్ యార్డు ప్రాంతంతో పాటు నగరంలోని ప్రధాన రహదారులపై ఆవులు, ఇతర పశువులు ఎక్కడబడితే అక్కడ సంచరిస్తుండడం గమనించిన కలెక్టర్ అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపైపశువుల సంచా రంవల్లవాహన చోదకు లు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంద న్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పశువులు రోడ్లపై సంచరించ కుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.రోడ్లపై పశు వులను వదిలితే కేసులు నమోదు చేయాలని, జరిమానా లు విధించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

కోటగిరి నుండి అయ్యప్ప స్వాముల పాదయాత్ర

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 4 (డీకే చాటింపు):సువర్ణభూమి శబరి మల మహా పాదయాత్ర ట్రస్ట్ బాన్సువాడ గురు వినయ్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో బయలుదేరే పాద యాత్రలో కోటగిరికి చెందిన సాయి చరణ్ స్వామి, జలంధర్ స్వామి ,టాక్లి గ్రామానికి చెందిన బాలాజి స్వామి లు అయ్యప్ప మందిరం నుంచి పాద యాత్రగా బయలు దేరారు. కోటగిరి అయ్యప్ప మందిరం నుండి బయలుదేరి స్వాములకు ఆలయ కమిటీ చైర్మన్ పోలా విట్టల్ రావు ,నిశాంత్, హనుమంతరావు స్వామీలు జెండా ఊపి పాదయాత్ర ప్రారంభిం చారు.అయ్యప్ప టెంపు ల్ నుండి గ్రామచావిడి, విఠలేశ్వర్ మందిరం, వీర హనుమాన్ నుండి వర్ని అయ్యప్ప దేవాల యానికి చేరుకుంటారు అని, అక్కడి నుండి నర్సుల్లాబాద్ మీదుగా బాన్సువాడకు సాయంత్రానికి చేరు కుంటారు అని స్వాము లు తెలిపారు. గురు వారం నాడు బాన్సు వాడ నుండి గురు వినయ్ స్వామి ఆధ్వర్యంలో మహా పాదయాత్ర ప్రారంభ మవుతుంది కావున గురు స్వాములు, స్వాములు, శ్రేయోభి లాషులు సమస్త భక్త కోటి అందరూ పాల్గొని వారికి సాగ నంపాలని స్వాములు పిలుపు ఇచ్చారు. పాదయా త్రగా బయలుదేరిన స్వాములకు, కోటగిరి స్వాములు ఘనంగా వీడ్కోలు పలికారు.



డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
గురువారం,నవంబర్,5, 2026

బీసీ వర్గాలకు దక్కిన న్యాయం!

బీసీ వర్గాల రిజర్వేషన్ల విషయంలో ఒక పెద్ద అవరోధాన్ని తొలగించింది. క్రీమీలేయర్‌ను అన్వయించే అంశంపై స్పష్టతనిచ్చిన సుప్రీంకోర్టు..కొందరు ఉన్నతాధికారుల తప్పుడు వైఖరి కారణంగా ఇరవై రెండు యేళ్లుగా రిజర్వేషన్ల హక్కుకు దూరమైన బీసీ బిడ్డల హక్కులను సగౌరవంగా పునరుద్ధరించింది. కంటికి కనిపించని, న్యాయస్థానాల పరిశీలనకు చిక్కని కుల వివక్ష.. బడుగు వర్గాల అభ్యర్థుల విషయంలో అనేక విధాలుగా అమలవుతున్నది. మొన్న ఇచ్చిన తీర్పుతో సుప్రీంకోర్టు.. బీసీ అభ్యర్థులను నానా అగచాట్లు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దల మొండి వైఖరిపై మొట్టికాయలు వేసింది. క్రీమీలేయర్‌ను నిర్ణయించడానికి, ఆదాయాన్ని గణించడానికి అనుసరించిన విభిన్న ప్రమాణాలను వివక్షగా పేర్కొన్న సుప్రీంకోర్టు.. ఓబీసీ అభ్యర్థుల క్రీమీలేయర్ స్థితిని నిర్ణయించడానికి తల్లిదండ్రుల ఆదాయమే ఏకైక ప్రమాణం కాదని పేర్కొంది. నాటి విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయం కారణంగా.. దేశంలోని మెజారిటీ వర్గమైన బీసీలకు (జాతీయ స్థాయిలో ఓబీసీలు) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మొదటిసారిగా రిజర్వేషన్లు దక్కాయి. వెనుకబడిన వర్గాలకు చేయూతను అందించిన పాపానికి వీపీ సింగ్ చివరికి తన ప్రధాన మంత్రి పదవిని కోల్పోవాల్సి వచ్చింది. 1993 నుండి ఓబీసీ రిజర్వేషన్లు అమలు అయినవి. ఆ తర్వాత 2004లో డీఓపీటీ అదే అంశంపై ఒక వివరణ లేఖని విడుదల చేసింది. దీని ద్వారానే.. బీసీల ఉద్యోగావకాశాలను గద్దలు తన్నుకు పోయే కుతంత్రానికి తెర తీయబడింది. 2004 అక్టోబర్ 14న, కేంద్రం జారీ చేసిన లేఖలో.. ఖాజలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల విషయంలో.. ఆయా సంస్థలలోని ఉద్యోగుల కేటగిరీలను ప్రభుత్వ సంస్థలలోని పోస్టులతో సమానత్వ మూల్యాంకనం చేయనట్లయితే, ఆదాయ సంపద పరీక్ష ఆధారంగా క్రీమీలేయర్ స్థితిని తప్పనిసరిగా నిర్ణయించాలని గుర్తించింది. వేతనాల నుండి వచ్చే ఆదాయం, ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయాన్ని (జీతాలు మరియు వ్యవసాయ భూమి మినహా) విడిగా అంచనా వేయాలని నిర్దేశించింది. ఇటు వేతన ఆదాయం కానీ.. అటు ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయం కానీ.. వరుసగా మూడు సంవత్సరాలు నిర్దేశించిన పరిమితిని మించితే.. వారి పిల్లలు క్రీమీలేయరుగా పరిగణించబడ తారని పేర్కొన్నది. ఈ లేఖ కారణంగా.. క్రీమీలేయర్ నిర్ధారణ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులకు దక్కిన వెసలుబాటు.. ఖాజలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు దక్కకుండా పోయింది. ఆదాయాన్ని లెక్కించేటప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో జీతపు ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకోవద్దన్నారు. అదే పీఎస్‌యూ, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల ఉద్యోగుల విషయంలో మాత్రం.. జీతపు ఆదాయాన్ని లెక్కించడం మొదలుపెట్టారు.. ఈ భేద భావం.. చాలా మంది బీసీ వర్గాల పిల్లలకు, రిజర్వేషన్ హక్కు దక్కకుండా చేసింది. మొన్న ఇచ్చిన తీర్పుతో సుప్రీంకోర్టు.. బీసీ అభ్యర్థులను నానా అగచాట్లు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దల మొండి వైఖరిపై మొట్టికాయలు వేసింది. న్యాయమూర్తులు పిఎస్ నరసింహా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. వెనుక బడిన వర్గాల వారికి దక్కాల్సిన ప్రయోజనాలను ఓబీసీలలోని సామాజికంగా అభివృద్ధి చెందిన వర్గాలు కైవసం చేసుకోకుండా నిలువరించడం కోసమే క్రీమీలేయర్‌ను మినహాయించడం తప్ప.. అదే సామాజిక వర్గానికి చెందిన సమాన స్థానాల్లో ఉన్న సభ్యుల మధ్య కృత్రిమ వ్యత్యాసాలను సృష్టించడం కాదు. అని స్పష్టీకరించింది. హేతుబద్ధమైన సమర్థన లేకుండా అదే వెనుకబడిన తరగతిలోని ఒక వర్గానికి ప్రతికూలతలు కలిగించే వ్యాఖ్యానాన్ని అవలంబించడం సమానులను అసమానులుగా పరిగణించడమేనని, అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ప్రైవేట్ సంస్థలు, పీఎస్‌యూలు, బ్యాంకుల ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులకు భిన్నంగా పరిగణించడం, దాని ఆధారంగా రిజర్వేషన్ అర్హతను నిర్ణయించడం వివక్షకు సమానం అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆఫీస్ మెమోరాండంలో ప్రస్తావించిన అంశాల్లో ఏదైనా అస్పష్టత ఉంటే వివరణ లేఖల ద్వారా ఆ అస్పష్టతను తొలగించవచ్చు తప్ప.. ఆఫీసు మెమోరాండం ద్వారా దాఖలు పడిన హక్కుల ను ఆ తర్వాత ఇవ్వబడిన వివరణ లేఖ ద్వారా రద్దు పరచడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.



గుత్ప తండాలోనూతన భవనాన్ని
ప్రారంభిం చిన వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్ విలేఖరి నవంబర్ 4 (డీకే చాటింపు): ఆర్మూర్ నియోజక వర్గం గుత్ప తాండ గ్రామంలో చౌక ధరల దుకాణ భవనమును ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ప్రారం భించిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పేదలకు బియ్యంతో పాటు ఆరు రకాల వస్తువులు కూడా పంపిణీ చేయుటకు సిద్ధంగాఉ ందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గుత్ప తండా సర్పంచ్ కుర్ర కిషన్, ఉ ప సర్పంచ్ మహేష్, గుత్ప గ్రామ సర్పంచ్ దశరథ్, శశి మాక్లూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ రావు, అడివి మామిడిపల్లి గ్రామ సర్పంచ్ లతా సాగర్, ఉపసర్పంచ్ చిరంజీవి, మున్సిపల్ చైర్పర్సన్ రఘు, ఆర్మూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ , డిసిసి కార్యదర్శి సాయినాథ్ గౌడ్ , కౌన్సిలర్లు నవీన్, ప్రసాద్, గంగోలి, భూపేంద్ర, ఆర్మూరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శాంతి, గంగాధర్ గౌడ్ , ఆర్మూర్ పట్టణ నాయకులు దామోదర్ , జిమ్మీ రవి, మురళి,చిట్టి రెడ్డి,



మహేందర్, ఏలియా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాకేష్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు నిరసన

- మున్సిపల్ జవాన్ ను మార్చాలాంటూ కార్మికుల ఆందోళన - తప్పును ఒప్పుకున్న జవాన్ - కౌన్సిలర్లు, సీఐటీయు నాయకులు, కార్మికులతో చర్చలు - ప్రజాప్రతినిధుల హామీతో విధుల్లోకి కార్మికులు





క్యాతనపల్లి(డీకే చాటింపు): మున్సిపాలిటీ ఆఫీస్ ముందు బుధవారం శానిటేషన్ కార్మికులు జవాన్ ను మార్చాలాంటూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి, కాసార్ల రాజలింగు మున్సిపాలిటీ యూనియన్ అధ్యక్షులు, సాంబారి వెంకటస్వామి జిల్లా సహాయక కార్యదర్శులు పాల్గొని మాట్లాడుతూ... గత నెలలో మున్సిపాలిటీ కార్మికులు జవాన్ ను మార్చాలాంటూ ధర్నా నిర్వహిస్తే మున్సిపాలిటీ కమీషనర్ దసరా తర్వాత మారుస్తానంటూ హామీ ఇచ్చారు. కానీ నేడు మళ్ళీ జవాన్ విధుల్లోకి రావడంతో కార్మికులు విధులు బహిష్కరణ చేసారు. విషయం తెలుసుకున్న స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు వచ్చి కార్మికులతో, సీఐటీయూ నాయకులతో మాట్లాడి సమస్యలు భవిష్యత్తులో జరగకుండా చూస్తాము. ఇతర సమస్యలు పరిష్కారానికి అధికా రులతో, కౌన్సిల్ లో చర్చించి పరిష్కరం చేస్తామన్నారు. జవాన్ శ్రీనివాస్ కార్మికులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులకు గురిచేయ్యను. ఒకవేళ ఎవరినైనా ఇబ్బందులకు గురి చేస్తే నన్ను విధుల తొలగిపోతాను అంటూ లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి రమేష్, కోశాధికారి సుధాకర్, కుమార్, దేవవరం, తిరుపతి, రాజయ్య,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

వాల్యూపిచ్ ఈ టెక్నాలజీస్ సంస్థను
సందర్శించిన జన్నారంపాఠశాల విద్యార్థినులు...





బెల్లంపల్లి (డికే చాటింపు) పట్టణంలోని వాల్యూపిచ్ ఈ టెక్నాలజిస్ సాఫ్ట్ వేర్ సంస్థ ను బుధవారం జన్నారంకు చెందిన జడ్పిహేచ్ఎస్ బాలికల పాఠశాల వారు ఐటిఈఎస్ విభాగంలో భాగంగా పారిశ్రామిక పర్యటనలో వాల్యూపిచ్ ఈ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను సందర్శించారు.ఈ సందర్భంగా సంస్థలో ఉద్యోగులు నిర్వహించే విధులు, పని చేసే విధానం, వివిధ రకాల ప్రాజెక్టులు, ఐటీ రంగంలో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలు, కార్యాలయ వాతావరణం మరియు పని తీరు తదితర అంశాలను విద్యార్థినులు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వాల్యూపిచ్ సంస్థ మేనేజర్ ఆదర్శ్ వర్ధన్ రాజు విద్యార్థినులకు సంస్థలో జరిగే కార్యకలాపాలు, ఉద్యోగుల పని విధానం, సంస్థ నిర్వహిస్తున్న వివిధ ప్రాజెక్టుల గురించి వివరించి, ఐటీ మరియు ఐటీఈఎస్ రంగాల్లో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వాల్యూపిచ్ సంస్థ తరఫున అడ్మిన్ సుధాకర్, నెట్‌వర్కింగ్ ఇంజినీర్ రామసాగర్, మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొల్ల రామన్న, పద్మజ, సుధాకర్, శ్రావతి, ఐటీఎస్ ఇన్‌చార్జ్ సునీత, ఉపాధ్యాయులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

మధురపురి కాలనీ వాసుల
చిరకాల సమస్యకు పరిష్కారం..

- రూ.50 లక్షలతో నాలా కనెక్టివిటీ పనులు!- దీపావళి అనంతరం పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించిన - తాజా మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి..!!!



ఎల్బీనగర్ (డీకే చాటింపు) గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని మధురపురి కాలనీ రోడ్ నెంబర్ -- 2 వద్ద వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచిపోయి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభించనుంది. స్ట్రామ్ వాటర్ నాలాకు 600 ఎంఎం పైప్‌లైన్ ద్వారా కనెక్టివిటీ కల్పించేందుకు రూ. 50 లక్షల జీహెచ్ఎంసీ నిధులతో పనులు చేపట్టనున్నారు.ఈ ప్రాంతంలో నాలాకు సరైన కనెక్టివిటీ లేకపోవడంతో ప్రతి వర్షాకాలంలో నీరు నిలిచిపోయి కాలనీ వాసులు, వీధి వ్యాపారులు, వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు తాజా మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు, నిరంతరం అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరు కోసం కృషి చేశారు. ఆయన చేసిన నిరంతర ప్రయత్నాల ఫలితంగా రూ. 50 లక్షల నిధులతో నాలా కనెక్టివిటీ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంగా మధురపురి కాలనీలోని వీధి వ్యాపారులు, స్థానిక ప్రజలు మరియు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పనులను దీపావళి పండుగ అనంతరం ప్రారంభించాలని అధికారులకు సూచించారు. 600 ఎంఎం పైప్‌లైన్ ద్వారా నాలాకు కనెక్టివిటీ కల్పించడం వల్ల వర్షాకాలంలో నీరు నిలిచిపోయే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పనులు ప్రారంభమైన తర్వాత ఎలాంటి జాప్యం లేకుండా నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని, జలమండలి మరియు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ప్రత్యేకంగా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్మాణ సమయంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, పనులు పూర్తయ్యే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి డివిజన్ మేనేజర్ మమత, డివిజన్ ఏఈ, ఇంజనీరింగ్ విభాగం వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సూపర్‌వైజర్ ప్రశాంత్, జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానిక వీధి వ్యాపారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సదర్ సమ్మేళనం



(డీకే చాటింపు,హైదరాబాద్) నగరంలోని ఎన్టీఆర్ గార్డెన్స్‌లో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత తేజస్వి యాదవ్, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన సదర్ సమ్మేళనంలో యాదవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయాలు, సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలిచే సదర్ ఉత్సవాలు ఉ త్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు,మంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కండక్టర్ మృతి పట్ల సీఏం విచారం

(డీకే చాటింపు,హైదరాబాద్):మణుగూరు డిపో మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ప్రవళిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ప్రవళిక కుటుంబానికి సర్కార్ అండ : మంత్రి పొన్నం

(డీకే చాటింపు,హైదరాబాద్):మణుగూరు డిపో మహిళా కండక్టర్ ప్రవళిక మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఆమే కుటుంబానికి ప్రభుత్వం, ఆర్టీసీ అండగా ఉంటుందన్నారు.ప్రవళిక మృతి తనను తీవ్రంగా కలచివేసిందన్నారు.ఇటీవల ప్రయాణికులతో జరిగిన వాదంలో బస్సు టైర్ల కింద పడి తీవ్రంగా గాయపడిన ప్రవళికకు దరాబాద్‌లోని సాయి సంజీవని ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించామని మంత్రి తెలిపారు. ఆమె ఆరోగ్యం మెరుగుపడి తిరిగి కోలుకొని వస్తారని ఆశించామని, అయితే మృతి దడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు.ప్రవళిక మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ భ్యులకు హృదయపూర్వక సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో ప్రవళిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.

కండక్టర్ మృతి పట్ల టీపీసీసీ చీఫ్ దిగ్భ్రాంతి

(డీకే చాటింపు,హైదరాబాద్): మణుగూరు ఆర్టీసీ డిపోలో మహిళా కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రవళిక మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఆమే అకాల మరణం అత్యంత బాధాకరమని, ఆమె మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు.ప్రజా రవాణా వ్యవస్థలో విధులు నిర్వహిస్తూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసిన ప్రవళిక మృతి తీరని లోటని అన్నారు.ప్రవళిక కుటుంబానికి ఇది పూడ్చలేని విషాదమని పేర్కొంటూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

23 వ రోజుకు చేరిన నేషనల్ హెల్త్ మిషన్
ఉద్యోగుల సమ్మె-మద్దతు తెలిపిన ఆశలు



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్4(డీకే చాటింపు):
17 వేల మంది ఉద్యో గుల ఆర్త నాదాలు ప్రభుత్వానికి వినబడడం లేదా అని జేఏసీ నాయకులు అన్నారు.23 వ రోజుకు చేరిన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మె కు మద్దతుగా ఈరోజు ఆశా కార్యకర్తలు శిబిరానికి తరలివచ్చారు. ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగు లపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడి నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. న్యాయమైనతమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె విరమించేది లేదని జె ఏ సి నాయకులు సందీప్ , విశాల, డాక్టర్ రామకృష్ణ , డాక్టర్ అబ్దుతుల్లా,మురళి,
తరుణ్, వనజ ,పుష్ప, రాధా, సౌజన్య, లక్ష్మి, స్వర్ణలత , లావణ్య, తదితర నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం శోచనీయమని దుయ్య బట్టారు. ఐకమత్యంతో పోరాటం కొనసాగిం చాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందే నని నినాదాలతో ప్రాంగణం హోరెత్తించారు.

డీసీఎంఎస్ ఇంచార్జి చైర్‌పర్సన్ గా అదనపు కలెక్టర్ రాజాగౌడ్ బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(డీకే చాటింపు): నిజామాబాద్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఇంచార్జి చైర్‌పర్సన్‌గా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజాగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పాలక వర్గం గడువుతీరి పోవడంతో ప్రభుత్వ ఆదేశం మేరకు చైర్మన్గా అధికారులను నియమి స్తున్నారు.ఈ సంద ర్భంగా సంబంధిత అధికారులు, సిబ్బంది ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు. డీసీఎంఎస్ కార్య కలాపాలను సమర్థ వంతంగా నిర్వహిస్తూ, రైతులకు సహకార రంగం ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అద నపు కలెక్టర్ వారికి సూచించారు.



అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలి:ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

– ఎమ్మెల్యే తో కలిసి ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిక్కిడి రఘువీర్ రెడ్డి

ఎల్బీనగర్ ,(డీకే చాటింపు) అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. మన ప్రియతమ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో ఎల్బీనగర్ బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిక్కిడి రఘువీర్ రెడ్డి కలసి మన మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్ నందు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కమ్యూనిటీ వాసులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి యోగక్షేమాలను తెలుసుకోవడం జరిగింది. అలాగే అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటరు నమోదును పూర్తి చేసుకొని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో , మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, బాలరాజు గౌడ్,



రాకేష్ రెడ్డి, భవాని, అనిల్ కుమార్, సత్యం, సహారా వెల్ఫేర్ అసోసియేషన్ వారు, నివాసులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి కోటి పరిహారం చెల్లించాలి

గన్ పార్క్ వద్ద టీయూ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా

(డీకే చాటింపు,హైదరాబాద్): తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం పట్ల ప్రభుత్వం తీవ్ర అలసత్వం వహిస్తోందని విమర్శిస్తూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ అసెంబ్లీ ఎదుట గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద ఉద్యమకారులు నిరసన ధర్నా నిర్వహించారు. జనగామ జిల్లా కొన్నే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ ఇటీవల ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘోర సంఘటనకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని టీయూ జేఏసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీయూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు నేడు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి రావడం అత్యంత విచారకరమన్నారు. లక్ష్మణ్ గౌడ్ ఆత్మహత్యకు బాధ్యత వహిస్తూ ఆయన కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ. 1 కోటి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమకారుల గుర్తింపు వివరాల నమోదు కోసం ‘ఉద్యమకారుల యాప్’ను వెంటనే ప్రారంభించాలని, రాబోయే డిసెంబర్ 9 నాటికి అర్హులైన ఉద్యమకారులం దరికీ తెలంగాణ ఉద్యమ ఫలాలు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా లో టీయూ జేఏసీ రాష్ట్ర నాయకులు అన్వర్ పటేల్, అనుముల రవీందర్, మోత్కూరు మల్లేష్, జి. యాదగిరి, రాజుగౌడ్, అంకం సతీష్, శ్రీశైలం, జాంబవ్, కృష్ణ, గిరి, రాజయ్య, అమరేందర్ గౌడ్, వి. అరుణ, లావణ్య, విజయలక్ష్మి, పుట్ట రంజిత్, అమృత్ తో పాటు పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

ఆలూరు గ్రామంలో నూతన గ్రంథాలయం

ప్రారంభించిన గ్రంధాలయ చైర్మన్

ఆర్మూర్ విలేఖరి నవంబర్ 4 (డీకే చాటింపు):ఆర్మూర్ నియోజక వర్గంలోనిఆలూరు గ్రామ యువకుల కోరిక మేరకు, ఆలూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు ఆలూరు సర్పంచ్ ముక్కెర విజయ్ విన్నపం మేరకు ఈ రోజు చైర్మన్ రాజారెడ్డి నిధులతో, 12,000 పుస్తకాలతో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి,చైర్మన్ రాజారెడ్డి , ఆలూరు సర్పంచ్ ముక్కెర విజయ్ ప్రారంభిం చారు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైయస్ , ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ రఘు , ఆర్మూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, డిసిసి కార్యదర్శి సాయినాథ్ గౌడ్, కౌన్సిలర్లు నవీన్ , ప్రసాద్,గంగోలి, భూపేంద్ర పాల్గొన్నారు. ఆర్మూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శాంతి,గంగాధర్ గౌడ్ , సొసైటీ చైర్మన్ అశోక్ , ఆర్మూర్ పట్టణ నాయకులు దామోదర్ , జిమ్మీ రవి గారు, మురళి మహేందర్



, ఏలియా రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ ,రాకేష్ రెడ్డి మరి యు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు,మహిళా నాయ కులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



ఆర్మూర్ విలేకరి నవంబర్ 4 (డీకే చాటింపు):
ఆర్మూర్ నియోజక వర్గం మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పైడి రాకేష్ రెడ్డి పంపిణీ చేశారు. ఆర్మూర్ మండలలబ్ధిదారులైన 90 మంది కళ్యాణ లక్ష్మి 18 మంది షాది ముబారక్ చెక్కులు ఒక్కొక్కరికి ఒక లక్ష 116 రూపాయలు చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. ఆలూరు మండల లబ్ధిదారులకు 36 కళ్యాణ లక్ష్మి ఒక షాది ముబారక్ చెక్కుని ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని బడుగు బలహీన పేద వర్గాల అభ్యున్నతికి శాసశక్తుల కృషి చేస్తున్నాను అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

డైరక్ట్ ఎన్నికలతో ఇబ్బందులేనా?

నెల్లూరు: కూటమి ప్రభుత్వం మున్సిపల్ చట్టాలకు సవరణలు చేస్తూ మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌లను ప్రజలే నేరుగా ఎన్నుకునే ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించడం వైసీపీ రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేస్తోంది. పరోక్ష ఎన్నికల విధానంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లను గెలిపించుకుని, అనంతరం రాజకీయ సమీకరణాలతో , క్యాంప్ రాజకీయాలతో మేయర్ పీఠాలను దక్కించుకోవడానికి , కనీసం గట్టి పోటీ ఇవ్వడానికి అవకాశముండేది. వార్డుల వారీగా పరిమిత శక్తిని ఉపయోగించి కొన్ని స్థానాలు గెలిచినా పార్టీ ఉనికి ఉందనే " సంకేతాలు ఇచ్చే అవకాశం దక్కేది. అయితే, నగర లేదా పట్టణ స్థాయి మొత్తాన్ని ఒకే నియోజకవర్గంగా భావించి జరిగే ఈ ప్రత్యక్ష పోరులో విజయం సాధించాలంటే విస్తృతమైన ప్రజాదరణతో పాటు సమగ్రమైన యంత్రాంగం అవసరం. ఇది ప్రతిపక్షంలో ఉన్న వైసీపీకి అతిపెద్ద సమస్యగా మారింది.మేయర్ , చైర్మన్ స్థాయి ప్రత్యక్ష ఎన్నికలంటే నగరమంతటా ప్రచారం నిర్వహించడం, భారీ ఎత్తున ఆర్థిక, అంగబలాలను సమకూర్చుకోక తప్పదు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి పార్టీల వైపు నుంచి నగరాల్లో పోటీకి బలమైన ఆర్థిక సామర్థ్యం, సామాజిక మద్దతు ఉన్న నేతలు సులభంగానే సిద్ధమవుతున్నారు. మరోవైపు ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ తరపున అంత భారీగా ఖర్చు పెట్టి, అధికార యంత్రాంగాన్ని ఎదుర్కొని పోరాడేందుకు ఆ స్థాయి హెవీవెయిట్ అభ్యర్థులు లభించడం కష్టంగా మారింది. పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్నవారు కూడా భారీగా సొంత నిధులు వెచ్చించడానికి వెనుకంజ వేస్తుండటంతో, ప్రధాన నగరాల్లో పరువు నిలబెట్టుకునే స్థాయిలో బలమైన అభ్యర్థులను ఖరారు చేయడం పార్టీ నేతలకు పెద్ద సవాలుగా మారింది.గతంలో వార్డు



స్థాయి ఎన్నికల్లో స్థానిక బలగాలు, వ్యక్తిగత సంబంధాలు పనిచేసేవి. కానీ ఇప్పుడు మేయర్, మున్సిపల్ చైర్మన్ల ప్రత్యక్ష ఎన్నికల వల్ల ఓటర్ల దృష్టి వార్డు సభ్యుల కంటే ప్రధాన వదవిపైనే ఎక్కువ కేంద్రీకృతమవుతుంది. నగరవ్యాప్తంగా అధికార పార్టీ వీచే గాలి , అభ్యర్థి ప్రభావం ఆటోమేటిక్‌గా కింద ఉన్న వార్డు కార్పొరేటర్, కౌన్సిలర్ స్థానాలపై కూడా ప్రభావం చూపుతుంది. మేయర్ అభ్యర్థికి గెలుపు అవకాశాలు లేవని భావిస్తే, అది కింది స్థాయి వార్డు అభ్యర్థుల ప్రచారంపై, అలాగే ఓటర్ల మూడ్‌పై ప్రతికూల ప్రభావం చూపుతోంది. పార్టీ క్షేత్రస్థాయి బలాబలాలు, నగర ప్రాంతాల్లో ఉండే ప్రతికూల వాతావరణం, అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎదురయ్యే వనరుల కొరతను లోతుగా విశ్లేషించకుండానే అధినేత ఆ ప్రకటన చేశారని పార్టీ సీనియర్ నేతలు మథనపడుతున్నారు. నాయకులకు కేవలం ఆదేశాలు ఇవ్వడమే తప్ప, ప్రతిపక్షంలో ఉన్న ఈ క్లిష్ట సమయంలో అభ్యర్థులకు అవసరమైన ఆర్థిక లేదా క్షేత్రస్థాయి రక్షణ బాధ్యతను పార్టీ కేంద్ర నాయకత్వం ప్రత్యక్షంగా తీసుకుంటుందనే స్పష్టమైన అభయాన్ని ఇవ్వలేకపోతున్నారు.

పగటిపూట ఇళ్లలో వరుస చోరీలకు పాల్పడుతున్న

అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టురట్టు

భారీగా బంగారం వెండి నగదు స్వాధీనం



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 4 (డీకే చాటింపు): పగటి పూట తాళం వేసిన ఇళ్లే టార్గెట్ చేసి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠ ను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య విలేక రుల సమావేశంలో వివరించారు. లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, కారు, నకిలీ నెంబర్ ప్లేట్స్,దొంగతనంచేయుటకు ఉపయోగించే ఇనుపరాడ్లును నవీపేట్ ఎస్సై శ్రీకాంత్ బృందం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగానిందితుల వివరాలు వెల్లడించారు. 1) A1సయ్యద్ షకీల్ తండ్రి సయ్యద్ యూసుఫ్, 46 సంవత్సరాలు, పాన్ షాప్ బిజినెస్, నివాసం: వార్డ్ నెంబర్ 05, జవహర్ నగర్, బుల్డాన జిల్లా, మహారాష్ట్ర స్టేట్. (ముఠా ప్రధాన సూత్రధారి, గతంలో వరంగల్, నిర్మల్, యదాద్రి భువనగిరి జిల్లాలు, కర్ణాటక , మహారాష్ట్రస్టేట్లలో దొంగతనాలు చేసి జైలుకు వెల్లాడు).2) A2పేరు షేక్ అహ్మద్ ఏ రాజు, తండ్రి షేక్ సమద్, వయస్సు 37 సంవత్సరాలు,పండ్ల వ్యాపారం, బుల్డానా గ్రామం, మహారాష్ట్ర, (గతంలో వరంగల్, యదాద్రి భువనగిరి జిల్లాలు, కర్ణాటక, మహారాష్ట్రస్టేట్లలో దొంగతనాలు చేసి జైలుకు వెల్లాడు). 3) A3 షేక్ ఇమ్రాన్ తండ్రి షేక్ మహబూబ్ 32 సంవత్సరాలు బిక్షటన, వార్డ్ నెంబర్ 5, జవహర్ నగర్, బుల్డాన జిల్లా మహారాష్ట్ర స్టేట్ ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితుల నుండి స్వాధీన పరచు కున్న సొత్తు వివరాలు
1) A1సయ్యద్ షకీల్: 1) 30గ్రాముల బంగారు నెక్లెస్, 2) బంగారు నక్లెస్-06 గ్రాములు 3) ఒక జత బంగారు కమ్మలు-06గ్రాములు 4) బంగారు ఉంగరం17 గ్రాములు, 5) బంగారు బిస్కెట్ --18 గ్రాములు, 6) బంగారు ఉంగరం, 03గ్రాములు 7) వెండి బీమా కడియాలు05 తులలు, 8) రెండుజతల వెండి పట్టా గొలుసులు 06 తులలు, 9) ఒక జత వెండి పట్టా గొలుసులు 06 తులు, 10) వెండి ఒత్తులు 04 తులలు
2) A2 షేక్ అహ్మద్ ఏ రాజు:. 1) రెండు బంగారు ఉంగరాలు -- 04గ్రాములు , 2) జత వెండి పట్టా గొలుసులు 04 తులలు మరియు 3) జత వెండి గాజులు 04 తులలు కలవు
3) A3 షేక్ అంజద్ నుండి: 5000/- రూపాయల నగదు .
దొంగతనాలకు ఉపయోగించిన మారుతి హోండా సిటీ కారు (నెంబర్: వీన 02 జదీ 8121) విలువ 5 లక్షలు. నఖిలి నెంబర్ ప్లేట్స్ 1) వీన 02 జదీ 8121 2) వీన 02 ణూ 6841 3) ూ07 ఱూ 4081 మరియు మూడు వివిద సైజులలో ఉన్నఇనుప రాడ్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.నిందితులు ప్రస్తుతము నేరము ఒప్పుకున్న వివిధ పోలీస్ స్టేషన్లలో ఉన్న కేసులవివరములు
1.Cr.No. 124 /2026 U/s 331(3),305(A)
BNS of Dichpally PS
2.Cr.No. 320/2026 U/sec 331(3),305(A)
BNS of Biknoor PS, Kamareddy dist.
3.Cr.No. 218/2026 U/sec 331(3),305(A)
BNS of Mudhole PS, Nirmal Dist.



4.Cr.No. 341/2026 U/sec 331(3),305(A)
BNS of Nizamabad Town IV PS.
5.Cr.No. 342/2026 U/sec 331(3),305(A)
BNS of Nizamabad Town IV PS.
6.Cr.No. 361/2026 U/sec 331(3),305(A)
BNS of Nizamabad Town IV PS.
7.Cr.No. 372/2026 U/sec 331(3),305(A)
BNS of Navipet PS.
8.Cr.No. 169/2026 U/sec 331(3),305(A)
BNS of Basara PS Nirmal Dist.
9.Cr.No. 237/2026 U/sec 331(4),305(A)
BNS of Alair PS Yadadri Bhuvanagiri Dist.
10.Cr.No. 342/2024 U/sec 331(4),305(A)
BNS of Nizamabad Town IV PS.
11.Cr.No. 168/2025 U/sec 331(3),305(A)
BNS of Choppadandi PS, Karimnagar Dist.

నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెది 04.10.2026 రోజున మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో ఫిర్యాది మహమ్మద్ నవిదుద్దీన్ అతని ఇంటికి తాళం వేసి హోటల్ కు వెళ్ళినాడు తిరిగి సాయంత్రం 6:30 గంటలకు వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలగోట్టి ఇంట్లో బిరువాలో ఉన్నటువంటి బంగారు వెండి మరియు నగదును ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించినారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారించగా. బుల్డాన జిల్లా మహారాష్ట్రకు చెందినటువంటి సయ్యద్ షకిల్, ఇతరులు కలిసి చేసినారని గుర్తించడం జరిగినది, నేరం జరిగిన రోజు నుండి నిందితు లనుపట్టుకోనుటకు రెండు బృందాలుగా ఏర్పడి వారిని పట్టుకోను టకు ప్రయత్నిస్తుండగా, ఈరోజు అనగా 04.11.2026 నిందితు లు నిజామాబాద్ వైపు వస్తున్నారని నమ్మద గిన సమాచారం మేరకు వారిని నవీపేట్ ఏరియా నందు ఉదయం 11. గంటలకు పట్టుకోవడం జరిగింది. వీరిని విచారించగా నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చేసిన నేరం తో పాటు, నిజామాబాద్, ఏరియాలలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. అంతేకాకుండా కర్ణాటక ప్రాంతంలోని యద్గిర్ పట్టణం ఏరియాలో కూడా పలు కేసులు చేసినట్లు స్వచ్ఛందంగా ఒప్పుకున్నారు. ఇందులో ప్రధాన నింది తుడు సయ్యద్ షకిల్ ఒక హోండా సిటీ కారు తీసుకొని దానికి నకిలీ నంబర్ పేర్లను తయారు చేసి దొంగ తనం చేసేటప్పుడు వాటిని కారుకు పెట్టడం జరుగుతుంది. సయ్యద్ షకిల్ ఒక్కడే ఇంటి లోకి వెళ్లి దొంగ తనం చేయగా మిగి లిన ఇద్దరు నిందితులు చుట్టుపక్కల ఎవరైనా వస్తున్నారేమో అని గమనిస్తూ అతనికి సమాచారం అంది స్తుంటారు. ఇట్టి కేసు ఛేదనకు నిజామాబా దు డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్, బి. ప్రకాష్ యాదవ్ గారి అధ్వర్యంలో టీం లుగాఏర్పడి సి.హెచ్ .శ్రీనివాస్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, కే.శ్రీకాంత్ సబ్ ఇన్స్పెక్టర్ పిఎస్ నవీపేట్, జజ్జూ టీం నుండి పి.శ్రీశైలం గారు, CI అజయ్ కుమార్, పి సివసేం మరియు ఎజస్వామి గౌడ్, కానిస్టేబుల్ రాజారెడ్డి,రాకేశ్, నీలేష్, సందీప్, సంగేష్,ఎల్ టీం సాగర్, శ్రీనివాస్, మరియు ఇతర సిబ్బం దిఅందరినీ నిజామా బాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య, అభినంధించారు.

బీసీ రిజర్వేషన్లు =ఓటు బ్యాంక్ డ్రామాలు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవోలను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీల మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సర్వోన్నత న్యాయస్థానం నిబంధనలకు ఈ జీవోలు విరుద్ధమని స్పష్టం చేస్తూ, ఆరు వారాల్లో ప్రక్రియ ప్రారంభించి ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. అయితే, ఈ తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్తామని సీఎం చంద్రబాబు ప్రకటించినప్పటికీ, న్యాయపరంగా ఇది నిలబడదని తెలిసి కూడా వేస్తున్న రాజకీయ ఎత్తుగడగానే స్పష్టమవుతోంది.రాజ్యాంగబద్ధమైన పరిమితులను అధిగమించి రిజర్వేషన్లు కల్పించడం సాధ్యం కాదని రాజ్యాంగ ధర్మాసనాలు ఎన్నోమార్లు స్పష్టం చేశాయి. సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. స్థానిక సంస్థల్లో రాజకీయోచిత వెనుకబాటుతనాన్ని నిర్ధారించేందుకు త్రిసభ్య కమిషన్ ద్వారా ట్రిపుల్ టెస్ట్ నిర్వహించకుండా , 50 శాతం సీలింగ్‌ను దాటుకుని ఏ రాష్ట్రమూ రిజర్వేషన్లు పొడిగించకూడదని పేర్కొంది. ఈ తీర్పులు ఉన్నప్పటికీ 34 శాతం కోటాతో జీవోలు తెచ్చి, అది కోర్టుల్లో చెల్లదని తెలిసీ సుప్రీంకోర్టుకు వెళ్లడం కేవలం రాజకీయ వ్యూహాల్లో భాగంగానే జరుగుతోంది. ఈ తరహా రాజకీయ వ్యూహాలు తెలుగు రాష్ట్రాలకు కొత్తవేమీ కావు. ఉమ్మడి ఏపీ సమయం నుంచి మొన్నటి తెలంగాణ పంచాయతీ ఎన్నికల వరకు కూడా ప్రభుత్వాలు 50 శాతానికి మించి బీసీ కోటాను పెంచుతూ నిర్ణయాలు తీసుకోవడం, న్యాయస్థానాలు వాటిని అడ్డుకోవడం క్రమబద్ధమైన పరిణామంగా మారింది. తెలంగాణలోనూ బీసీ రిజర్వేషన్లపై గతంలో తెచ్చిన ఆర్డినెన్సులు కోర్టుల్లో నిలబడలేక చివరకు 50 శాతం లోపే ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. ప్రభుత్వాలు రాజ్యాంగ నిపుణుల సలహాలు తీసుకోకుండా లేదా తెలిసీ విస్మరించి, ఎన్నికల ముందు భారీ రిజర్వేషన్ల హామీలు ఇవ్వడం ఒక అనవసర సంప్రదాయంగా మారింది. ఈ తరహా పరిమితికి మించిన రిజర్వేషన్ల హామీలు వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఇచ్చేవి కావు. ఇవి ప్రధానంగా ఓటు బ్యాంకులను ఆకట్టుకునేందుకు ఆడే రాజకీయ క్రీడ. బీసీ వర్గాల్లో అత్యాశలు, ఆకాంక్షలు రేకెత్తించడం, ఆపై జీవోలను సిద్ధం చేయడం, న్యాయస్థానాలు రాజ్యాంగ చట్రంలో వాటిని కొట్టేయగానే మేము బీసీలకు న్యాయం చేయాలని చూశాం, కానీ కోర్టులు అడ్డుకున్నాయి అంటూ సానుభూతి పొందేందుకు ప్రయత్నించడం రాజకీయ పార్టీల పరిపాటిగా మారింది. దీనివల్ల అసలైన లబ్ధిదారులకు న్యాయం జరగకపోగా, స్థానిక సంస్థల ఎన్నికలు సుదీర్ఘకాలం పాటు వాయిదా పడి స్థానిక పాలన స్తంభించిపోతోంది. వాస్తవానికి, బీసీలకు స్థానిక సంస్థల్లో చట్టబద్ధమైన అధిక ప్రాతినిధ్యం కల్పించాలనే నిజమైన చిత్తశుద్ధి ప్రభుత్వాలకు ఉంటే, ముందుగా ట్రిపుల్ టెస్ట్ ద్వారా క్షేత్రస్థాయి డాటాను సేకరించి, రాజ్యాంగ సవరణల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. లేదా 50 శాతం పరిమితికి లోబడే బీసీలకు గరిష్టంగా లబ్ధి చేకూరేలా సీట్ల కేటాయింపు చేయాలి. కానీ, ఆచరణాత్మక పరిష్కారాలను విస్మరించి, న్యాయపోరాటం పేరుతో కాలయాపన చేయడం వల్ల సమయం, ప్రజాధనం వృథా కావడం తప్ప మరే ఫలితం ఉండదు. హైకోర్టు తీర్పు ను బట్టి చూస్తే సుప్రీంకోర్టుకు వెళ్లినా ఏపీ ప్రభుత్వానికి ఉపశమనం లభించే అవకాశాలు అత్యల్పం. కాబట్టి కోర్టుల వల్ల జరగలేదనే రాజకీయ నెపం నెట్టడం ఆపి, సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితికి లోబడి ఎన్నికల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయడమే ప్రజాస్వామ్య బద్ధమైన మార్గం. బీసీ సమాజం కూడా కేవలం కాగితాలపై ఇచ్చే 34 శాతం హామీల కంటే, చట్టబద్ధంగా అమలుకు సాధ్యమయ్యే ప్రాతినిధ్యంపైనే స్పష్టమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

డేటాను పూర్తిగా పరిశీలించకుండానే
2025 డిసెంబర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ సర్వే నిర్వహించింది. రాష్ట్ర జనాభా, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగం, ఇళ్లు, ఆస్తుల స్థితిగతులతో పాటు అన్ని కీలక వివరాలను సేకరించింది. 2026 జూన్‌లో ఈ వివరాలను స్థానిక సంస్థల ముందుంచి ప్రజలు వెరిపై చేసుకునే అవకాశం కల్పించింది. మొత్తం 39 అంశాలపై సామాజిక ధ్రువీకరణ చేపట్టారు. ఈ డేటా ఆధారంగా రాష్ట్ర జనాభాలో బీసీలు దాదాపు 50.42% (గ్రామీణ ప్రాంతాల్లో 48.84%, పట్టణాల్లో 54.35%) ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 1/3వ వంతు, గ్రామీణ స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు కల్పించడానికి రెండు జీవోలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. అయితే, సుప్రీంకోర్టు గతంలో కె.కృష్ణమూర్తి, వికాస్ కిషన్‌రావ్ గావ్లీ, సురేష్ మహాజన్, బిర్రు ప్రతాప్‌రెడ్డి కేసుల్లో ఇచ్చిన తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50%కి మించకూడదంటూ ప్రతివాదులు ఈ జీవోలను హైకోర్టులో సవాల్ చేశారు. ఆ తీర్పులు వెలువడే నాటికి, నేటికీ పరిస్థితులు మారాయని సమగ్ర కుటుంబ సర్వే తేల్చిందని రాష్ట్ర ప్రభుత్వం వాదించింది. రాజకీయ రిజర్వేషన్లను కేవలం జనాభా ఆధారంగా కాకుండా సామాజిక, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా చేపడుతున్నట్లు హైకోర్టుకు వివరించినట్లు ప్రభుత్వం తెలిపింది. అయినప్పటికీ రిజర్వేషన్లు 50%కి మించకూడదన్న కారణంతో హైకోర్టు ఆ రెండు జీవోలను రద్దు చేసింది.కె.కృష్ణమూర్తి, వికాస్ గావ్లీ కేసుల్లో తీర్పులను లోతుగా విచారించి సేకరించిన డేటా అందుబాటులో ఉంటే రిజర్వేషన్లు 50 శాతం మించొచ్చు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని స్థానిక సంస్థలన్నీ ధ్రువీకరించాయి. బదులు హైకోర్టు దాన్ని పూర్తిగా రద్దు చేయడం సరికాదని సుప్రీంకోర్టు పిటిషన్‌లో పేర్కొంది. రిజర్వేషన్లపై 50% పరిమితి అన్నివేళలా తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనేమీ కాదని 'జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొందని ఏపీ ప్రభుత్వం గుర్తుచేసింది.

కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే సక్సెస్ 1,090 కోట్ల స్టీల్ బ్రిడ్జీలు, అండర్‌పాస్‌ల రద్దు



హైదరాబాద్, : హైదరాబాద్ కేబీఆర్ పార్కు చుట్టూ ఏడు కూడళ్లలో చేపట్టాలని భావించిన రూ.1,090 కోట్ల స్టీల్ బ్రిడ్జీలు, అండర్‌పాస్‌ల ప్రాజెక్టును జీహెచ్‌ఎంసీ రద్దు చేసింది. వన్‌వే విధానం అమలు చేసిన తర్వాత ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గడంతో భారీ వ్యయంతో నిర్మాణాలు చేపట్టడం అవసరం లేదని ప్రభుత్వం భావించింది. జూబ్లీ చెక్‌పోస్టు, కేబీఆర్ పార్కు గేట్, ముగ్ధా జంక్షన్, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి తదితర ప్రాంతాల్లో పనులను నిలిపివేశారు. కాంట్రాక్టర్లు కేఎన్‌ఆర్, మేఘాతో చేసుకున్న ఒప్పందాలను కూడా రద్దు చేశారు. ఇదే సమయంలో పంజాగుట్ట నుంచి జూబ్లీ చెక్‌పోస్టు వరకు కొత్త ఎలివేటెడ్ కారిడార్‌కు మార్గం సుగమమైంది. హైదరాబాద్ నగరానికి కీలకమైన కేబీఆర్ పార్కు చుట్టూ ఏడు ప్రధాన కూడళ్లలో చేపట్టాలని ప్రతిపాదించిన స్టీల్ బ్రిడ్జీలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి బ్రేక్ పడింది. మొత్తం రూ.1,090 కోట్ల అంచనా వ్యయంతో రెండు ప్యాకేజీలుగా చేపట్టిన ఈ పనులను రద్దు చేయాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. నిర్మాణ పనులు ప్రారంభిస్తే కొంతకాలం పాటు నగరంలోని ప్రధాన మార్గాల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉండటంతో అధికారులు ప్రత్యామ్నాయంగా వన్‌వే విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. నెల రోజుల క్రితం అమలు చేసిన వన్‌వే విధానంతో మొదట్లో వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. అయితే ఒకట్రెండు రోజుల తర్వాత పరిస్థితి క్రమంగా మెరుగుపడింది. మూడో రోజు నుంచి ప్రధాన సిగ్నళ్ల వద్ద ఎక్కువసేపు నిరీక్షించాల్సిన అవసరం లేకుండా వాహనాలు సాఫీగా కదలడం ప్రారంభించాయి. దీంతో కేబీఆర్ పార్కు చుట్టుపక్కల ట్రాఫిక్ సమస్యను భారీ నిర్మాణాలు చేపట్టకుండానే పరిష్కరించే అవకాశం ఉందని అధికారులు భావించారు. ట్రాఫిక్ రద్దీ మెరుగుపడిన నేపథ్యంలో వందల కోట్ల రూపాయలు వెచ్చించి స్టీల్ బ్రిడ్జీలు, అండర్‌పాస్‌లు నిర్మించడం అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించింది. పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్‌ఎంసీ ప్రత్యేక అధికారి జయేశ్‌రంజన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ కూడా సమావేశంలో పాల్గొన్నారు. జూబ్లీ చెక్‌పోస్టు, కేబీఆర్ పార్కు గేట్, ముగ్ధా జంక్షన్, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పరిసరాలతో పాటు ఇతర కూడళ్లలో ప్రతిపాదించిన నిర్మాణాలను రద్దు చేయాలని నిర్ణయించారు. ఆయా పనుల కోసం కేఎన్‌ఆర్, మేఘా సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసేందుకు కూడా స్థాయీ సంఘం ఆమోదం తెలిపింది. దీంతో కేబీఆర్ పార్కు చుట్టూ భారీ నిర్మాణాలతో ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించిన పాత ప్రణాళికకు తెరపడింది. ఇదే సమయంలో పంజాగుట్ట నుంచి జూబ్లీ చెక్‌పోస్టు వరకు కొత్త ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. పంజాగుట్ట ఎన్‌ఎఫ్‌సీఎల్ కూడలి నుంచి జూబ్లీ చెక్‌పోస్టు మెట్రో స్టేషన్ రోడ్డును, అంటే జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36ను కలుపుతూ ఆరు లైన్ల పైవంతెన నిర్మించనున్నారు. ఈ కారిడార్ సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవు ఉండనుంది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లోని ముఫకంజా విద్యాసంస్థల సమీపంలో పైవంతెనపైకి ఎక్కే వాహనాలు నేరుగా జూబ్లీ చెక్‌పోస్టు మెట్రో స్టేషన్ కిందకు చేరుకునేలా డిజైన్ రూపొందించనున్నారు. అదే విధంగా చెక్‌పోస్టు మెట్రో స్టేషన్ వద్ద కారిడార్‌పైకి ఎక్కే వాహనాలు ముఫకంజా కాలేజీ ప్రాంతంలో దిగేలా ఏర్పాట్లు చేయనున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1 వైపు వెళ్లే వాహనాల కోసం ఎలివేటెడ్ కారిడార్ నుంచి జలగం వెంగళరావు పార్కు వరకు ప్రత్యేక ర్యాంపును నిర్మించే ప్రతిపాదన కూడా ఉంది. ప్రస్తుతం డిజైన్ల రూపకల్పన పూర్తికావాల్సి ఉండటంతో ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం, నిర్మాణ విధానం, ఇతర సాంకేతిక అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. కేబీఆర్ పార్కు చుట్టూ ప్రతిపాదించిన పాత ప్రాజెక్టు రద్దు కావడంతో కొత్త ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ బాధ్యతను జీహెచ్‌ఎంసీ మేఘా సంస్థకు అప్పగించింది. ఈ మార్పుతో భారీ స్థాయి కూడళ్ల అభివృద్ధికి బదులుగా ట్రాఫిక్ రద్దు వేగవంతం చేసే ప్రత్యామ్నాయ మౌలిక వసతులపై దృష్టి సారించినట్లైంది. ముఖ్యంగా పంజాగుట్ట? బంజారాహిల్స్? జూబ్లీ చెక్‌పోస్టు మార్గంలో సిగ్నల్ ఆధారిత ట్రాఫిక్‌ను తగ్గించి, వాహనాల నిరంతర రాకపోకలకు అనువైన కారిడార్ ఏర్పాటు చేయడమే కొత్త ప్రణాళిక ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

కేటిఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే నాలుక కోస్తాం జాగ్రత

- కేటిఆర్ ... దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం ఆస్తులుపై ఆధారాలు ఉంటే బయట పెట్టు

- కేటిఆర్ ఆస్తులపై మరొక సారి ఆధారాలు బయటపెట్టిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం?



హైద్రాబాద్: కేటిఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే నాలుక కోస్తాం జాగ్రత? అనిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం హెచ్చరించారు. సోమవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కేటిఆర్ కు దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం ఆస్తులుపై ఆధారాలు ఉంటే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కేటిఆర్ హైటెక్ సిటీలో యశోద ఆసుపత్రికి 210 కోట్ల ఎకరాల ప్రభుత్వ భూమిని 33కోట్లకు ఇచ్చారు. కరోన టైం లో యశోద ఆసుపత్రి 3వేల కోట్లు సంపాదించాడు. యశోద ఆసుపత్రికి ఎకరానికి 11కోట్ల చొప్పున 3ఎకరాలకు డబ్బులు ఇచ్చిండు. రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా పెట్టిండన్నారు. గజం లక్షా 50వేల ఉంటే గజం 33వేల కే ఇచ్చిండు. 16.06.205 జీవో 82,సర్వే నినీ.41/147.10.2015 జివో 191 ద్వారా యశోద ఆసుపత్రికి భూమిని ధారా దత్తం చేసిండు. 2015 లో కేటిఆర్ కు 15 శాతం వాటా ఇచ్చిండు, వాటి మీద ఇప్పుడు విచారణ జరుగుతుంది. కేటిఆర్ కు మతి స్థిమితం లేదు. పిచ్చి లేచి రోడ్ల పై తిరుగుతుండు. కేటిఆర్ ను ఎర్రగడ్డ కు పంపించాల్సిందే. కేటిఆర్ చెంచా గాళ్లతో మాట్లాడిస్తున్నారు. మోడీకవర్ ఇప్పుడు పెట్టింది కాదు, సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభానికి మాత్రమే పోయాడు. మోడీకవర్ ఎండి డాక్టర్ అనిల్ కృష్ణ 42 మంది డైరెక్టర్లు. మెడికవర్ ఎండి అనిల్ కృష్ణ ను బెదిరించి కేటిఆర్ పది ఏండ్లు ఏడాదికి 10 కోట్లు లాగా 100 కోట్లు తీసుకుండు. కేటిఆర్ ఎపి అమరావతి లో 1000 కోట్లతో భార్య శైలిమా ఒరుతో హోటల్ కట్టిండు. కోహినూర్ హోటల్ లో బెదిరించి 25శాతం వాటా తీసుకున్నాడని ఆరోపించారు. కేటిఆర్ అయ్యకు అబ్బకు పుట్టి ఉంటే వాస్తవం కాదని చెప్పాలి. మా ముఖ్యమంత్రి గా ప్రమాణం స్వీకారం చేసినప్పటినుండి ఒక్క రూపాయి లేదు. నేను చూపించే హోటల్స్ ఆధారాలు అన్ని కేటిఆర్ ఒప్పుకుండు. 2021 లో జగన్ కు డబ్బులు ఇచ్చిండు. మెడికవర్ తో సీఎం రేవంత్ రెడ్డికి సంబంధం లేదు. రేవంత్ రెడ్డి కుటుంబనికి సంబంధం ఉంటే ఆధారాలు యట పెట్టాలి. మాక్స్బిన్ ఫార్మా కంపెనీ 31.03 2023 ఃతీబ హయాంలో పెట్టారుమాక్స్ బిన్ తో ముఖ్యమంత్రి కి సంబంధం ఏముందని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు 2023 లో సీఎం రేవంత్ రెడ్డి అల్లుడికి 16శాతం వాటా ఉందిస్వచ్ బయో కంపెనీ జూన్ 24. 2025 లో ప్రారంభం అయిందిపసుపునూరి హరివర్దన్ రెడ్డి డైరెక్టర్ ముఖ్యమంత్రి కి సంబంధం లేదుసోడా కన్స్ట్రక్షన్ కంపెనీమాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి కొడుకుది. 2010 జూలై 12 న కంపెనీ పెట్టారుకేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు గీత హుందాయి షో రూమ్ 2021 లో పెట్టారుసీఎం రేవంత్ రెడ్డి సతీమణి ఫ్యామిలీ ముందు నుండే ఉన్నత కుటుంబం. అపుడు రేవంత్ రెడ్డి మంత్రి కాదు, ముఖ్యమంత్రి కాదుమైండ్ వాల్ట్ కార్పోరేట్ స్కూల్ సీఎం రేవంత్ రెడ్డి కూతురిది అని కేటిఆర్ తప్పుడు ప్రచారం చేస్తుండుమైండ్ వాల్ట్ కార్పోరేట్ స్కూల్ హైదరాబాద్ లేదు2014 ముందు కేటిఆర్ కు ఒక్క రూపాయి లేదు2014 తర్వాత వేల కోట్లు ఎట్లా వచ్చినవి కేటిఆర్? అని ప్రశ్నించారు. దొర అహకారం తో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే కేటిఆర్ ను తన్ని తరిమివేస్తారుచెంచా గాళ్లతో ప్రెస్మీట్ పెట్టిస్తే తెలంగాణ ప్రజలు నమ్మరన్నారు.

భారత ప్రజాస్వామ్య వ్యవస్థను చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతోంది

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు, ఎన్నికల సంఘం మంచివి.. ఓడిపోతే మాత్రం నిందలా? తెలంగాణలో చొరబాటుదారుల ఓట్లను తొలగిస్తుంటే ఓటమి భయంతో 'ఇండి' కూటమి విష ప్రచారం చేస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనకు ప్రత్యామ్నాయం భారతీయ జనతా పార్టీ మాత్రమే. హిందూ దేవాలయాలపై వరుస దాడులు జరుగుతుంటే నిందితులకు 'మతిస్థిమితం లేదు' అంటూ తప్పించే కుట్రలు పరిపాటిగా మారాయి. అక్టోబర్ 7న తెలంగాణలోని జిల్లా కేంద్రాల్లో 'సేవా జ్యోతి యాత్ర', 'వికసిత్ భారత్ సంకల్ప సభ'లను విజయవంతం చేయాలి. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎన్. గౌతం రావు , వీరేందర్ గౌడ్ , వేముల అశోక్ , బిజెపి తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, సంస్థాగత సంయుక్త ప్రధాన కార్యదర్శి దశరథ్ , కర్ణాటక రాష్ట్ర సహ ఇన్‌ఛార్జ్ డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు , మరియు రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు దిశానిర్దేశం చేశారు. భారత ఎన్నికల వ్యవస్థపై ప్రపంచం గర్విస్తుంటే.. కాంగ్రెస్ ఏడుస్తోంది: ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత విజయవంతమైన ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలిచిందని రాంచందర్ రావు పేర్కొన్నారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ప్రధాని నరేంద్ర మోదీ తో మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం పనితీరును, ఎలక్షన్ గుర్తింపు కార్డులతో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించే విధానాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారని గుర్తుచేశారు. యావత్ ప్రపంచం మన ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియను చూసి గర్విస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ మాత్రం దేశంపై, ఎన్నికల సంఘంపై ఏడుస్తూ అవాకులు చవాకులు పేలుతోందని మండిపడ్డారు. ఒక సాధారణ చాయ్‌వాలా దేశానికి ప్రధానమంత్రి కావడాన్ని ఆ పార్టీ జీర్ణించుకోలేకపోతోందని, నెహ్రూ కుటుంబం నుంచే ప్రధాని కావాలనే సంకుచిత భావనతో దేశంలో జరిగిన ఎన్నికలన్నీ చెల్లవంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎన్నికలు చెల్లవనుకుంటే.. మొదట తెలంగాణలో అక్రమంగా గెలిచిన రేవంత్ రెడ్డి చేత, అలాగే కేరళం, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రుల చేత రాజీనామాలు చేయించాలని సవాల్ విసిరారు. ఎన్నికల్లో తాము గెలిస్తే ఈవీఎంలు, ఈసీ మంచివని.. ఓడిపోతే మాత్రం వాటిపై నిందలు వేయడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని తీవ్రంగా మండిపడ్డారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో కీలక పరిణామం



మహబూబ్ నగర్ : శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ తవ్వకం పనుల్లో కీలక ముందడుగు పడిందని ప్రభుత్వం తెలిపింది. ఎడమ గట్టు కాలువ సొరంగం పనుల్లో అత్యంత ప్రమాదకరమైన షియర్‌జోన్‌ను విజయవంతంగా దాటుకుని తవ్వకాలు ముందుకు సాగుతున్నాయని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. టన్నెల్ పనులపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడిన మంత్రి ఉత్తమ్.. గత ఆరు నెలల కాలంలోనే సుమారు 700 మీటర్ల మేర తవ్వకం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఎస్ఎల్‌బీసీలో మొత్తం 43.968 కిలోమీటర్ల పొడవైన ప్రధాన టన్నెల్‌లో ఇప్పటివరకు 79 శాతం మేర పనులు పూర్తి చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీలో ఇంకా 9.1 కిలోమీటర్ల మేర తవ్వకాలు పూర్తికావాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రోజుకు దాదాపు 7 నుంచి 7.5 మీటర్ల మేర తవ్వకం పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. పనులను మరింత వేగవంతం చేసేందుకు అదనపు డ్రిల్లింగ్ బూమర్, ఎలక్ట్రిక్ లోడర్లు, ఆధునిక ఎక్స్‌కవేటర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. జర్మనీ నుంచి అక్టోబర్ చివరినాటికి ప్రత్యేక లోకోమోటివ్ రానుందని, ఇది అందుబాటులోకి వస్తే టన్నెల్‌లో తవ్విన మట్టిని అత్యంత వేగంగా బయటకు తరలించే వీలుంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. గతంలో ఒక నిర్మాణ సైకిల్ పూర్తవడానికి 48 గంటల సమయం పట్టేదని, ప్రస్తుతం ఆ సమయాన్ని 20? 24 గంటల మేర తగ్గించామని పేర్కొన్నారు. త్వరలోనే ఈ సమయాన్ని 10 గంటలకు మేరకు కుదించేలా పనుల వేగాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా పెట్టుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ తవ్వకాలను కొనసాగించాలని అధికారులను సూచించినట్లు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మూడు జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ సహా కీలక సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సొరంగం పూర్తయితే కరవు పీడిత ప్రాంతాలకు 30 టీఎంసీలకు పైగా నీరు అందనుంది. సొరంగం మొత్తం పొడవు 43.968 కిలోమీటర్లు కాగా, ఇప్పటివరకు 79 శాతం పనులు పూర్తయ్యాయి. ఇంకా 9.1 కిలోమీటర్ల మేర తవ్వకాలు చేపట్టాల్సి ఉంది. గత ఐదు, ఆరు నెలల్లో ఇన్‌లెట్, ఔట్‌లెట్ మార్గాల్లో కలిపి సుమారు 700 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. అత్యంత క్లిష్టమైన షియర్ జోన్‌ను దాటడం ఈ పురోగతిలో కీలకమని మంత్రి పేర్కొన్నారు. సొరంగం తవ్వకాల సమయంలో గతేడాది ఫిబ్రవరిలో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుతం భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. బలహీనమైన భూభాగం, రాళ్లు విరిగిపడే ప్రమాదాలున్న చోట ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేశారు. 140 మిల్లీమీటర్ల మందం కలిగిన పైపులతో రక్షణ కవచం ఏర్పాటు చేసి తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం రోజుకు సగటున ఏడు నుంచి ఏడున్నర మీటర్ల మేర తవ్వకాలు జరుగుతున్నాయి. ఔట్‌లెట్ వద్ద మూడు చేతుల డ్రిల్లింగ్ యంత్రం పనిచేస్తుండగా, అక్టోబరులో ఇన్‌లెట్ వద్ద మరో యంత్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. జర్మనీ నుంచి తెప్పిస్తున్న ప్రత్యేక రైలు ఈ నెలాఖరుకు చేరుకోనుంది. దీంతో సొరంగం లోపల తవ్విన మట్టిని, రాళ్లను వేగంగా బయటకు తరలించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఒక విడత తవ్వకాల పనులు పూర్తి కావడానికి 20 నుంచి 24 గంటలు పడుతోంది. కొత్త యంత్రాలు, మెరుగైన రవాణా సదుపాయాలతో ఈ సమయాన్ని పది గంటలకు తగ్గించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అక్టోబరు చివరి నుంచి పనుల్లో మరింత వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా, నిర్ణీత గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని స్పష్టం చేశారు

అప్పాజీపేటలో అర్ధరాత్రి మిస్టరీ!

అనంతపురం : అనంతపురం జిల్లాలో అప్పాజీపేటలో వారం రోజులుగా గాల్లోంచి రాళ్లు పడుతున్నాయి. అవి ఎక్కడ నుంచి వస్తున్నాయో.. ఎలా పడుతున్నాయో అర్థం కాక గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. పోలీసులు నిఘా పెట్టిన సమయంలో ఈ రాళ్లు పడ్డాయి. దీంతో ఇది ఏ దెయ్యం పనో అని గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్వామిజీల దగ్గరకు పరుగులు తీస్తున్నారు. అయితే ఆకతాయిల పని అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నట్టు తెలుస్తుంది. ప్రజలు మాత్రం రాత్రిపూట నిద్రపోలేకపోతున్నామని, ఈ సమస్యను త్వరగా పరిష్కరించమని కోరుతున్నారు. అనంతపురం జిల్లాలో అప్పాజీపేటలో ఓ వింత పరిస్థితి నెలకొంది. ఆ గ్రామంలో వారం రోజులుగా గాల్లోంచి రాళ్లు పడుతున్నాయి. ఈ పరిణామంతో రాత్రైతే చాలు వణికిపోతున్న జనం.. ఆ ఊర్లో ఉండాలంటే భయపడిపోతున్నారు. ఈ ఘటన వల్ల ఇప్పటికే చాలా ఇళ్లు డ్యామేజ్ అయ్యాయి. ఇళ్ల పైకప్పులు పగిలిపోయాయి. ఆ రాళ్లు ఎక్కడ నుంచి వస్తున్నాయో తెలియక ఆ ఊరి ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. రాత్రి పూట అందరూ ఒకే చోటకు చేరుతున్నారు. ఈ విషయంపై ప్రజలు రకరకాలుగా ఆలోచనలు చేస్తున్నారు. ఎవరైనా కావాలనే చేస్తున్నారా? దైవం పనా? దెయ్యం పనా? అనే ఊహగానాలు జోరందుకున్నాయి. ఈ బాధ భరించలేక ప్రజలు చివరి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న తర్వాత నలుగురు పోలీసులు ఆ గ్రామంలో గస్తీ కూడా నిర్వహించారు. ఆ సమయంలో కూడా గాల్లోంచి రాళ్లు పడ్డాయి. అయినా ఫలితం లేకపోయింది. ఈ విషయంపై ప్రజలు స్వామిజీల దగ్గరకు పరుగులు తీస్తున్నారు. పోలీసులతో పాటు సుమారు 20 మంది యువకులు కూడా ఈ మిస్టరీని ఛేదించడానికి కొండపైకి వెళ్లి పరిశీలించారు. అప్పుడు కూడా ఇళ్లపై రాళ్లు వచ్చి పడ్డాయి. దీంతో ఆ గ్రామ ప్రజలు ఇది కచ్చితంగా అదృశ్య శక్తుల పనే.. అని అనుమానిస్తున్నారు. అయితే అలాంటి దానికి ఆస్కారం లేదని, ఇది ఆకతాయిలు చేస్తున్న పనిగా కనిపిస్తుందని పోలీసులు భావిస్తున్నట్టు సమాచారం. ఇందులో భాగంగానే పోలీసులు నిఘా ఉన్న సమయంలో రాళ్లు ఎలా పడుతున్నాయో గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. కొందరు వ్యక్తులే కావాలనే రాళ్లు విసురుతూ భయాందోళనకు గురి చేస్తున్నారా? దీనికి ఇంకేదైనా కారణముందా? అనే కోణంలో దర్యాప్తు సాగుతుంది. అయితే రాళ్ల దాడి వల్ల ప్రజలు రాత్రిళ్లు ప్రశాంతంగా నిద్రపోలేకపోతున్నారు. ఎక్కువగా సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు రాళ్లు పడ్డాయని స్థానికులు చెబుతున్నారు. చాలామంది గ్రామానికి వచ్చి వీడియోలో, ఫోటోలు తీసుకెళ్తున్నారని కానీ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. దీంతో తమకు భద్రత కల్పించాలని గ్రామస్థులు పోలీసులను కోరుతున్నారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇలా జరిగిన ఘటనలు అనేకం జరిగాయి. ప్రకాశం జిల్లా, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలోని గ్రామాల్లో అచ్చం ఇలాగే రాత్రైతే ఇళ్లపై రాళ్లు పడేవి. 'జన విజ్ఞాన వేదిక' ప్రతినిధులు, పోలీసులు నైట్ విజన్ కెమెరాలు పెట్టి దర్యాప్తు చేశారు. ఆ విచారణలో గ్రామస్థులే ఆస్తి తగాదాల వల్ల ఈ రాళ్లు విసిరినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో అప్పాజీపేటలో కూడా పోలీసులు సాధారణ గస్తీని నిర్వహించే బదులు సీసీ కెమెరాలు, డ్రోన్లు లేదా నైట్ విజన్ కెమెరాలు ఉపయోగిస్తే ఈ రాళ్ల వాన మిస్టరీ త్వరగా వీడే అవకాశం ఉంటుంది.

సచివాలయానికి మంచినీటి సరఫరా కొనసాగుతోంది



హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి మంచినీటి సరఫరా నిలిచిపోయిందంటూ కొన్ని వార్తా ఛానళ్లలో ప్రసారమైన కథనాలపై హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) స్పందించింది. సచివాలయానికి జలమండలి నుంచి అందించే మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. సచివాలయానికి మంచినీటి సరఫరా నిలిచిపోయిందన్న సమాచారం వెలువడిన వెంటనే జలమండలి అధికారులు స్పందించారు. ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి సచివాలయంలోని మంచినీటి సంపును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ తనిఖీల్లో సంపులో నీటిమట్టం పూర్తిస్థాయిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో సచివాలయానికి నీటి సరఫరా నిలిచిపోయిందన్న వార్తల్లో వాస్తవం లేదని జలమండలి స్పష్టం చేసింది. జలమండలి నుంచి సచివాలయానికి రోజువారీగా అందించే మంచినీటి సరఫరా యథావిధిగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఎలాంటి సాంకేతిక సమస్య, సరఫరా అంతరాయం లేదని పేర్కొన్నారు. సచివాలయంలోని నీటి సంపును ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెల్లడించారు. అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలో నీటి నిల్వలు సాధారణ స్థాయిలోనే ఉన్నట్లు తేలడంతో సచివాలయానికి నీటి సరఫరాపై వస్తున్న అనుమానాలకు జలమండలి తెరదించింది. ప్రజలు, సిబ్బంది ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. సుమారు రూ. 50 లక్షల మేర వాటర్ బిల్లుల బకాయిలు పెండింగ్‌లో ఉండటమే నీటి సరఫరా నిలిపివేతకు కారణంగా మారింది. ఆయా ఏజెన్సీలకు చెల్లించాల్సిన బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించకపోవడంతో, పాత బిల్లులు పూర్తిస్థాయిలో క్లియర్ చేసే వరకు వాటర్ క్యాన్ల సరఫరా చేసేది లేదని కాంట్రాక్టర్లు స్పష్టం చేశారు. ఈ సేవలను అందిస్తున్న 4 ప్రైవేటు ఏజెన్సీలు ఏకకాలంలో సచివాలయానికి సరఫరాను నిలిపివేసినట్లు తెలుస్తోంది. సచివాలయంలో ఉన్నట్టుండి మంచినీటి కొరత ఏర్పడటంతో ఆయా శాఖలు, మంత్రివర్గ పేషీల అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. అందులో పనిచేస్తున్న ఉద్యోగులు, ఇతర సిబ్బంది ఎవరికి వారే స్వయంగా వాటర్ బాటిళ్లను వెంట తెచ్చుకోవాలని సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ పరిపాలనా కేంద్రమైన రాష్ట్ర సచివాలయానికే మంచినీటి బకాయిల కారణంగా నీటి సరఫరా నిలిచిపోవడం సచివాలయ వర్గాల్లోనూ, సచివాలయానికి వచ్చే సందర్శకుల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ప్రభుత్వ వర్గాలు స్పందించాల్సి ఉంది.

మళ్లీ బ్యాలెట్లతో ఎన్నికలకు ఖర్గే డిమాండ్



న్యూఢిల్లీ, : కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దేశవ్యాప్తంగా జరిగిన లోక్‌సభ , అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తిగా అక్రమమని, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా దేశంలోని ముఖ్యమంత్రులంతా అక్రమ ప్రక్రియ ద్వారానే పదవుల్లోకి వచ్చారని ఆరోపణలు చేశారు. ప్రస్తుత లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేసి, బ్యాలెట్ పేపర్ పద్ధతిలో సరికొత్తగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగబద్ధ ఎన్నికల ప్రక్రియను ఇంత తీవ్రంగా కించపరిచే ప్రకటన దేశంలోని అత్యంత పురాతన జాతీయ పార్టీ అధ్యక్షుడి స్థాయి నుంచి రావడం విడ్డూరంగా మారింది.ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వచ్చినప్పుడు ప్రజాస్వామ్యం గెలిచిందని, పరాజయం ఎదురైనప్పుడు వ్యవస్థలన్నీ మేనేజ్ అయిపోయాయని నిందించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్న విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే ఈసారి ఖర్గే ఏకంగా దేశంలోని యావత్ ఎన్నికల ప్రక్రియనే చట్టవిరుద్ధం అని ప్రకటించడంతో, పరోక్షంగా భారత రాజ్యాంగం, దేశ ప్రజల తీర్పునే ఆయన అవమానించినట్లయింది. ఈవీఎంల దుర్వినియోగం, ఓటర్ల జాబితాల సవరణ అంటూ సాకులు వెతుకుతూ, క్షేత్రస్థాయిలో వరుస ఓటములకు ఎన్నికల సంఘంపై నెపం నెట్టే ప్రయత్నం కాంగ్రెస్ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకుంటున్నారు. ఖర్గే చెప్పినట్లు దేశంలో జరిగిన ఎన్నికలన్నీ చట్టవిరుద్ధమే అయితే, ఆ వ్యవస్థ ద్వారానే ఏర్పడిన ప్రభుత్వాలు కూడా అక్రమమే కావాలి. మరి అదే నిజమైతే, కాంగ్రెస్ పార్టీ తన వాదనల్లో ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే చేతల్లో చూపించాల్సిన అవసరం ఉంది.కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోనూ ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్నికైంది ఇదే ఈవీఎంల ద్వారా, ఇదే ఎన్నికల సంఘం పర్యవేక్షణలోనే. మరి ఆ రాష్ట్రాల్లో కాంగ్రెస్ సాధించిన విజయాలు కూడా అక్రమమైనవేనా అన్న ప్రశ్నకు ఆ పార్టీ నేతలు ఏం సమాధానం చెబుతారు? కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యంపై, దేశ ప్రజల ముందు తమ వైఖరిపై నిజాయితీ ఉంటే.. ఇతరుల రాజీనామాలను డిమాండ్ చేయడానికి ముందుగా తాము పాలించే రాష్ట్రాల్లో నైతిక బాధ్యతను చాటుకోవాలి. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయించి, కాంగ్రెస్ ముఖ్యమంత్రులతో రాజీనామాలు చేయించాలి. మేము ఈ ఎన్నికల ఫలితాలను గుర్తించడం లేదు, అందుకే మా పదవులను త్యజించి బ్యాలెట్ పేపర్ ఎన్నికలను కోరుతున్నాం అని తమ ప్రభుత్వాలను రద్దు చేసినప్పుడే ఖర్గే వాదనలకు దేశంలో కనీస విశ్వసనీయత లభిస్తుంది.అధికారంలో ఉన్న రాష్ట్రాల గద్దెలను అంటిపెట్టుకుని ఉంటూ, కేంద్రంలోని ప్రభుత్వంపై మాత్రం అక్రమం అనే ముద్ర వేసి లోక్‌సభ రద్దును కోరడం పూర్తిగా రాజకీయ ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం. కాంగ్రెస్ గెలిస్తే ప్రజాతీర్పు, ఓడిపోతే వ్యవస్థల కుట్ర అనే కుంటిసాకులు ఇక ఏమాత్రం ప్రజాక్షేత్రంలో చెల్లవు. కాంగ్రెస్ హైకమాండ్ నిజంగానే ప్రస్తుత ఎన్నికల వ్యవస్థను తిరస్కరిస్తే.. ముందుగా తమ సొంత రాష్ట్రాల్లో అధికారాన్ని వదులుకుని రాజీనామాలతో మొదలుపెట్టాలి. అప్పుడు మాత్రమే వారి పోరాటానికి నైతిక బలం చేకూరుతుంది.

అక్బరుద్దీన్ రాజకీయ సన్యాసం..



హైదరాబాద్, : హైదరాబాద్ పాతబస్తీ రాజకీయాల్లోనూ, ఎంఐఎం శాసనసభా పక్ష నేతగానూ క్రియాశీలక పాత్ర పోషిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ? వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకపోవచ్చంటూ స్వయంగా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. తన విద్యాసంస్థ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నాకు వయస్సు అయిపోయింది, వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు, అసలు పోటీ చేయాలనే ఆలోచన కూడా నాకు లేదు అని ఆయన సంచలన ప్రకటన చేశారు.అక్బరుద్దీన్ ఈ నిర్ణయానికి రావడం వెనుక ప్రధాన కారణంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని చెప్పుకోవచ్చు. 2011లో బార్కాస్‌లో ఆయనపై జరిగిన దాడి అనంతరం ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడింది. రెండు, మూడు సార్లు ఆయన పరిస్థితి విషమం అనే ప్రచారం జరిగింది. గత కొన్నేళ్లుగా వెన్నునొప్పి, ఇతర అంతర్గత ఆరోగ్య సమస్యలతో నిరంతరం వైద్య సంరక్షణలో ఉంటున్న ఆయన, నిరంతర ప్రచార ఒత్తిడిని , అసెంబ్లీలో సుదీర్ఘ రాజకీయ కసరత్తును తట్టుకోవడం శారీరకంగా సవాలుగా మారిందని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.మరోవైపు పాతబస్తీలో ఓవైసీ కుటుంబ తదుపరి తరం ఫీల్డులోకి రాబోతోందని చెబుతున్నారు. చంద్రాయణగుట్ట నియోజకవర్గం దశాబ్దాలుగా ఓవైసీ కుటుంబానికి కంచుకోటగా ఉంది. అక్బరుద్దీన్ స్థానంలో ఆయన కుమారుడు నూరుద్దీన్ ఓవైసీని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దింపేందుకు రంగం సిద్ధమవుతోందనే చర్చ జోరందుకుంది. పాతబస్తీ ఓటర్లకు నూరుద్దీన్‌ను పరిచయం చేస్తూ, అక్బరుద్దీన్ వెనుక ఉండి మార్గదర్శకత్వం వహించే దిశగా పార్టీ నాయకత్వం ప్రణాళిక రచిస్తున్నట్లు సమాచారం. వయసు అయిపోయింది అనే కారణం అయితే.. ఆయన సోదరుడు అసదుద్దీన్.. అక్బరుద్దీన్ కంటే పెద్ద. మరి ఆయనేం అనుకోవాలన్న ప్రశ్నలు వస్తున్నాయి.తాను కేవలం 12వ తరగతి వరకే చదివానని చెప్పడానికి ఏమాత్రం సిగ్గుపడనని ఎమ్మెల్యే అక్బరుబ్బీన్ అన్నారు. తక్కువ చదువు చదివినప్పటికీ, ఎంతో కీర్తి ప్రతిష్ఠలు సంపాదించడంతో పాటు ఎన్నో ఒవైసీ విద్యాసంస్థల భవనాలను నిర్మించినందుకు గర్వంగా ఉందన్నారు. కొందరు ఉద్దేశపూర్వకంగానే తన పరువు తీయడానికి, ఇబ్బందులకు గురిచేయడానికి రకరకాల కుట్రలు చేస్తున్నారని, కానీ తాను ఎవరి ముందూ తలవంచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ దేశం, ఈ గడ్డ అందరిదని, ఇక్కడ ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉన్నాయని చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఒకవేళ తాను భౌతికంగా ఉన్నా, లేకపోయినా తాను నెలకొల్పిన ఒవైసీ విద్యాసంస్థల భవనాల్లో తన గళం శాశ్వతంగా నిలిచిపోతుందని అక్బరుద్దీన్ ఒవైసీ భావోద్వేగానికి లోనయ్యారు. రాజకీయాలు, ఇక్కడి మిగతా వ్యవహారాలు అన్నింటినీ వదిలేసి మక్కాలోనే ఉండిపోవాలని ఉందన్నారు. మక్కాలోనే కన్నుమూయాలనేది తన చివరి కోరికని ప్రసంగంలో తెలిపారు. 2024లో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఒవైసీ సోదరులను ఎలా చంపుతారో తెలియదంటూ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో కలకలం రేపాయి.అయితే అసెంబ్లీ బయటా, లోపలా ఎంతో దేరింగ్ అండ్ దాషింగ్ గా వ్యవహరించే అక్బరుద్దీన్.. తాను ముసలివాడినయ్యానని, వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదోనని చెప్పడం. తాను ఉన్నా, లేకపోయినా ఒవైసీ విద్యాసంస్థల భవనాల్లో తన గళం శాశ్వతంగా ఉంటుందంటూ భావోద్వేగానికి లోనవడం హాట్ టాపిక్ అవుతోంది. ఎంతో ఆవేశంగా వ్యవహరించే అక్బరుద్దీన్ ఇలా కూడా మాట్లాడతారా అని చర్చించుకుంటున్నారు. హిజాబ్ మన ఆయుధం అని.. ఎవరు వ్యతిరేకించినా వదలకూడదని హైదరాబాద్ పాతబస్తీ యువతులకు అక్బరుద్దీన్ ఒవైసీ సూచించారు. హిజాబ్‌తోనే జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని, కష్టపడి పైకి రావాలని ఒవైసీ విద్యాసంస్థల విద్యార్థినులకు సూచించారు.

బీజేపీ బూచి రాజకీయాలకు ముగింపు



చెన్నై, : తమిళనాడు రాజకీయాలు ఎప్పుడూ దేశ రాజకీయాలకు భిన్నమైన వైఖరితో నడుస్తుంటాయి. ద్రవిడ భావజాలం, స్వయంప్రతిపత్తి నినాదాలతో దశాబ్దాలుగా కేంద్రంలోని బీజేపీని బద్ధ శత్రువుగా చిత్రీకరిస్తూ నడిచిన తమిళ రాజకీయం.. ఇప్పుడు ఊహించని మలుపు తిరిగింది. ఒకప్పుడు బీజేపీని , కాషాయ రాజకీయాలను తీవ్రంగా వ్యతిరేకించడమే తమిళనాడులో గెలుపు మంత్రంగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ భావజాలం కనుమరుగై, అన్ని ప్రధాన శక్తులూ కేంద్రంతో ఘర్షణను పక్కనపెట్టి వ్యూహాత్మక సర్దుబాట్ల వైపు అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రధాన పార్టీ కూడా ఇప్పుడు బీజేపీపై బాహాటంగా యుద్ధం ప్రకటించే స్థితిలో లేకపోవడం సరికొత్త రాజకీయ వాస్తవికతను ఆవిష్కరిస్తోంది.ఒకవైపు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న అన్నాడీఎంకే మళ్లీ అధికారికంగా ఎన్డీయే గూటికి చేరి బీజేపీతో పొత్తును కొనసాగిస్తుండగా.. అధికారం కోల్పోయిన ద్రవిడ మున్నేట్ర కళగం వైఖరిలో వచ్చిన విస్మయకర మార్పు రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఓటమి ఎదురైన వెంటనే కాంగ్రెస్‌తో బంధాన్ని తెంచుకుని దూరంగా జరిగిన డీఎంకే.. ఇప్పుడు బీజేపీపై ఒక్క విమర్శ కూడా చేయకుండా పూర్తిగా మౌనముద్ర దాల్చింది. సనాతన ధర్మం, హిందీ వ్యతిరేకత, కేంద్ర నిధుల విపక్ష అంటూ గతంలో రోజూ విరుచుకుపడే ఉదయనిధి స్టాలిన్ వంటి దూకుడు నేతలు సైతం ఇప్పుడు కేంద్రంపై తీవ్రమైన వ్యాఖ్యలు చేయకుండా నోరు కట్టేసుకున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల భయం, ద్రవిడ ఓటు బ్యాంకులో మార్పులు డీఎంకేను బీజేపీపై సైలెంట్ అయ్యేలా ఒత్తిడి చేశాయన్నది బహిరంగ రహస్యం.మరోవైపు నూతన రాజకీయ శక్తిగా అవతరించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తలపతి విజయ్ నేతృత్వంలోని టీవీకే తీరు మరింత ఆసక్తికరంగా ఉంది. కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర పార్టీల మద్దతుతో సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్ పేరిట సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్నప్పటికీ.. విజయ్ జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కూటమి ప్రాబల్యంలోకి వెళ్లలేదు. ఢిల్లీ వేదికగా ఇండియా కూటమి కేంద్ర ఎన్నికల సంఘంపై సాగిస్తున్న సేవ్ డెమోక్రసీ ఉద్యమానికి గానీ, ఈవీఎంల వ్యతిరేక ప్రచారాలకు గానీ విజయ్ ప్రభుత్వం ఎలాంటి మద్దతు ప్రకటించకపోవడం గమనార్హం. కాంగ్రెస్‌ను తన కూటమిలో ఒక భాగస్వామిగా మాత్రమే ఉంచుకుంటూ.. ఢిల్లీ స్థాయిలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో ఎటువంటి ఘర్షణాత్మక వైఖరి లేకుండా సమదూర సంబంధాన్ని కొనసాగిస్తున్నారు.గతంలో తమిళనాడు ఎన్నికల్లో బలంగా పనిచేసిన యాంటీ-బీజేపీ సెంటిమెంట్ ఇప్పుడు తన పదును పూర్తిగా కోల్పోయింది. అన్నాడీఎంకే పొత్తుతో ఉండగా, అధికారం కోల్పోయిన డీఎంకే రాజీ ధోరణిలోకి వెళ్లిపోయింది. అటు కొత్తగా అధికారంలోకి వచ్చిన విజయ్ టీవీకే కేంద్రంతో ఘర్షణ పడే సాహసం చేయడం లేదు. ఈసీ వ్యవహారాలు, కేంద్ర విధానాలపై తమిళనాడు పార్టీలు గళం విప్పకపోవడం.. ద్రవిడ ఉద్యమ పునాదుల్లో సిద్ధాంతాల కంటే అధికార మనుగడ, లబ్ధి మాత్రమే మిగిలాయని నిరూపిస్తోంది. ఒకప్పుడు తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొన్న బీజేపీ.. నేడు తమిళనాట తన వ్యతిరేకతను పూర్తిగా పలుచన చేసి, రాష్ట్ర రాజకీయాలను తన నియంత్రణలోకి తెచ్చుకోవడంలో తెరవెనుక వ్యూహాత్మక విజయం సాధించిందని అనుకోవచ్చు.

ఎల్ నినో ఎఫెక్ట్...కొత్త జాబ్ కార్డు రెడీ



హైదరాబాద్, : ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గ్రామీణ కూలీలకు నిరంతర ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త జాబ్‌కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. వీబీ జీరాంజీ పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి 15 రోజుల్లోనే కార్డులు అందించాలని ఆదేశించింది. ఇప్పటికే 18 జిల్లాల్లోని 265 మండలాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించారు. పంటల సాగు తగ్గడంతో కూలీలకు పనులు, ఆదాయం తగ్గిన నేపథ్యంలో ప్రతి గ్రామంలో రోజుకు 100 నుంచి 150 మందికి ఉపాధి కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గ్రామీణ కూలీలకు నిరంతర ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీబీ జీరాంజీ పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి జాబ్‌కార్డులు త్వరగా జారీ చేయాలని నిర్ణయించింది. కొత్త దరఖాస్తుదారులకు 15 రోజుల్లోనే జాబ్‌కార్డు అందించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇప్పటికే 18 జిల్లాల్లోని 265 మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఆయా ప్రాంతాల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో పంటల సాగు తగ్గింది. దీంతో వ్యవసాయ పనులపై ఆధారపడే కూలీలకు పనిదినాలు తగ్గి ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడినట్లు ప్రభుత్వం నిర్ధారించింది.ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ప్రస్తుత జాబ్‌కార్డుదారులతో పాటు కొత్తగా ఉపాధి కోరుకునే వారిని కూడా నమోదు చేయాలని సూచించింది. గ్రామాల్లో ఉపాధి అవసరమున్న కుటుంబాలను గుర్తించి వారికి పనులు కల్పించేలా కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రతి గ్రామం నుంచి రోజుకు 100 నుంచి 150 మందికి ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించింది. వ్యవసాయ పనులు తగ్గిన సమయంలో గ్రామీణ కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా ఉపాధి హామీ పనులు అందుబాటులో ఉండేలా అధికారులు ఏర్పాట్లు చేయనున్నారు. ముఖ్యంగా కరవు ప్రభావిత మండలాల్లో ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో 52.46 లక్షల కుటుంబాలకు చెందిన 1.08 కోట్ల మంది జాబ్‌కార్డులు కలిగి ఉన్నారు. వీరికి కొనసాగుతున్న ఉపాధి అవకాశాలతో పాటు కొత్తగా పనులు కోరుకునే కుటుంబాలను కూడా పథకంలోకి తీసుకురావడం ద్వారా కరవు పరిస్థితుల్లో ఆదాయ నష్టాన్ని కొంతమేర తగ్గించాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా ఉంది.18 ఏళ్లు నిండిన గ్రామీణులు జాబ్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం నిర్ణీత దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి ఆధార్‌కార్డు, ఫొటోను జత చేయాలి. సంబంధిత పత్రాలతో దరఖాస్తును గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమర్పించాలి. కార్యదర్శి దరఖాస్తును పరిశీలించిన అనంతరం మండల కార్యాలయానికి పంపిస్తారు. మండల స్థాయిలో ఎంపీడీవో దరఖాస్తు, సంబంధిత పత్రాలను పరిశీలించి అర్హతను నిర్ధారిస్తారు. అనంతరం జాబ్‌కార్డు జారీ చేస్తారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి ఈ ప్రక్రియను వేగవంతం చేసి 15 రోజుల్లోనే కార్డు అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. వర్షాభావ పరిస్థితుల్లో వ్యవసాయ పనులు తగ్గినప్పటికీ గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండేలా చేయడం ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. ముఖ్యంగా కరవు ప్రభావిత ప్రాంతాల్లో స్థానికంగా పనులు కల్పించడం ద్వారా కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే అవసరాన్ని తగ్గించే అవకాశం ఉంది.

కూకట్‌పల్లి 286 ఎకరాల భూ వివాదం



హైదరాబాద్, : కూకట్‌పల్లి సర్వే నంబర్ 1007లోని 286 ఎకరాల భూమిపై దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. 1961లో మధ్యతరగతి ఉద్యోగులు ఏర్పాటు చేసిన భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఈ భూమిలో ప్లాట్ల కోసం ఒప్పందాలు చేసుకుంది. అనంతరం కోర్టు ప్రక్రియ ద్వారా 167 ఎకరాలకు రిజిస్ట్రేషన్లు జరిగాయి. మిగిలిన 119 ఎకరాలపై వివాదం కొనసాగుతోంది. భూములపై హక్కుల విషయంలో పలు పక్షాలు వాదనలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం తమ స్థలాల్లో జోక్యం, ప్రహరీ నిర్మాణాలు, ఒత్తిళ్లపై సొసైటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు.భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ 1961లో చిరుద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలు కలిసి ఏర్పాటు చేసుకున్నారు. రాజధాని నగరంలో తమ కుటుంబాలకు సొంత స్థలాలు ఉండాలనే ఉద్దేశంతో సొసైటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు చెబుతున్నారు. అనంతరం కూకట్‌పల్లి సర్వే నంబర్ 1007లోని 286 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు అప్పటి హక్కుదారు నవాబ్ రియాజ్ యార్ జంగ్ వారసులతో ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం.అయితే భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది. చివరకు 1991 నుంచి 1998 మధ్య కోర్టు ప్రక్రియ ద్వారా 70 ఎకరాలు, 50 ఎకరాలు, 25 ఎకరాలు, 22 ఎకరాల చొప్పున మొత్తం 167 ఎకరాలు సొసైటీకి రిజిస్టర్ అయినట్లు సభ్యులు చెబుతున్నారు. మిగిలిన 119 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరగలేదు. ఈ భూముల్లో కొంత భాగంలో సొసైటీ సభ్యులు ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నారు. మరికొంత భూమి ఖాళీగా ఉంది.మాదాపూర్‌లో హైటెక్ సిటీ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో భూముల ధరలు భారీగా పెరిగాయి. హైటెక్ సిటీకి సమీపంలో ఉన్న కూకట్‌పల్లి ప్రాంతంలో భూములకు డిమాండ్ పెరగడంతో సొసైటీ భూములపై కూడా వివాదం ముదిరిందని సభ్యులు ఆరోపిస్తున్నారు. ప్రత్యామ్నాయ డాక్యుమెంట్లు సృష్టించి భూములపై హక్కులు పొందేందుకు ప్రయత్నాలు జరిగాయని వారు చెబుతున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి తుది నిర్ధారణ న్యాయస్థానాల తీర్పులు, అధికారిక రికార్డుల ఆధారంగానే జరగాల్సి ఉంది.సొసైటీ సభ్యుల ఆరోపణల ప్రకారం, పాత భూ లావాదేవీలకు సంబంధించి కొన్ని ప్రత్యామ్నాయ పత్రాలు తెరపైకి వచ్చాయి. జంగ్ కుటుంబానికి సంబంధించిన వ్యక్తుల పేర్లు, పాత ఒప్పందాలు, ఇతర సంస్థలకు భూముల బదలాయింపునకు సంబంధించిన పత్రాలను చూపిస్తూ హక్కులు వాదిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. అయితే సొసైటీ సభ్యులు ఈ పత్రాల చెల్లుబాటుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో సంబంధిత పేర్లకు ఆధారాలు లేవని కూడా వారు చెబుతున్నారు.రాష్ట్ర విభజన అనంతరం ఈ వివాదం మరింత సంక్లిష్టంగా మారిందని సొసైటీ సభ్యులు పేర్కొంటున్నారు. తమకు సంబంధించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని, అధికారులను ఆశ్రయించినా సమస్య పరిష్కారం కాలేదని వారు ఆరోపిస్తున్నారు. మరోవైపు భూముల హక్కులపై వివిధ పక్షాలు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో వివాదం కోర్టుల్లో కొనసాగుతోంది.ప్రస్తుతం 286 ఎకరాల భూమి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సొసైటీ సభ్యులు చెబుతున్నారు. దీనివల్ల దశాబ్దాల క్రితం స్థలాలు కొనుగోలు చేసిన కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే ఇళ్లలో నివసిస్తున్నవారితో పాటు ఖాళీ స్థలాలు కలిగి ఉన్నవారూ తమ ఆస్తుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వృద్ధులు కావడం, మరికొందరు మరణించడంతో వారి వారసులు న్యాయపోరాటం కొనసాగించాల్సి వస్తోందని సభ్యులు అంటున్నారు.ఈ భూముల విలువ ప్రస్తుతం ఎకరాకు వందల కోట్ల రూపాయల స్థాయిలో మె?త్తంగా 50 వేల కోట్ల వరకు ఉందని సొసైటీ సభ్యులు చెబుతున్నారు. అందువల్ల 286 ఎకరాల ఆస్తి విలువ భారీగా ఉంటుందని పేర్కొంటున్నారు. ఇదే కారణంగా భూములపై హక్కుల వివాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు కొందరు సభ్యులతో మధ్యవర్తిత్వం ద్వారా రాజీ ప్రయత్నాలు జరుగుతున్నాయని సొసైటీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 22 ఎకరాలకు సంబంధించి సెటిల్‌మెంట్ జరిగినట్లు సమాచారం ఉందని, మిగిలిన సభ్యులపైనా ఇలాంటి ఒత్తిడి తీసుకువస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

కాంగ్రెస్ కు సవాల్ గా ఎమ్మెల్సీ ఎన్నికలు

వరంగల్ : తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ కు సవాల్ గా మారనున్నాయి. ఇద్దరు రెడ్డి సామాజికవర్గం అభ్యర్థులను ప్రకటించడం కొంత ఇబ్బందిగా మారనుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. రెండు పట్టభద్రుల అయితే రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ నాయకత్వం, ప్రధాన ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా ముందస్తుగా పావులు కదుపుతోంది. మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్, వరంగల్?ఖమ్మం?నల్గొండ స్థానాల్లో ఇద్దరు అభ్యర్థులను కాంగ్రెస్ ముందుగానే ప్రకటించింది. ఇది బీసీల్లో ఒకింత అసంతృప్తికి కారణమయ్యాయని సొంత పార్టీ నేతలే చెబుతున్నారు. గెలుపు గుర్రాలే లక్ష్యంతో అభ్యర్థులను ఎంపిక చేసినప్పటికీ అన్ని సమయాల్లో సామాజికవర్గం, ఆర్థిక పరిస్థితులు ఉపయోగపడవని కొందరు గుర్తు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రధాన వ్యూహాలు మాత్రం పకడ్బందీగానే ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు.అందరికంటే ముందే అభ్యర్థుల ప్రకటించడం ఒకింత కలసి వచ్చే అంశంగా చెబుతున్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, ప్రత్యర్థి పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించి కాంగ్రెస్ ప్రచారంలో ముందడుగు వేసింది. ఏఐసీసీ ఆమోదంతో రెండు స్థానాలకు బలమైన అభ్యర్థులను ఖరారు చేసింది. మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్ స్థానానికి టీపీసీసీ మీడియా వింగ్‌లో పనిచేసిన సామ రామ్మోహన్ రెడ్డిని, వరంగల్?ఖమ్మం?నల్గొండ స్థానానికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని ఎంపిక చేసింది. ఇద్దరూ ఆర్థికంగా బలమైన నేతలే కావడంతో పాటు ఆ యా ప్రాంతాల్లో పట్టున్న నేతలుగా గుర్తింపు పొందడం తమకు కలసి వచ్చే అంశంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భావిస్తుంది. రెండు స్థానాల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అన్ని వ్యూహాలను సిద్ధం చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు మంత్రులను ఇన్ ఛార్జులుగా నియమించారు. సామాజిక సమీకరణాల కంటే గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇచ్చినట్లు పార్టీ నాయకత్వం తెలిపింది. ఈ ఎన్నికల్లో కేవలం సామాజిక సమీకరణాలను మాత్రమే కాకుండా పట్టభద్రుల్లో అభ్యర్థులకు ఉన్న వ్యక్తిగత బలం, నెట్‌వర్క్, ప్రచార సామర్థ్యం మరియు గెలిచే అవకాశాల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేసింది. అయితే ఇరు స్థానాల్లోనూ రెడ్డి సామాజికవర్గానికి సీట్లు కేటాయించడంపై బీఆర్ఎస్ వంటి ప్రత్యర్థి పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుపు ఓటర్ల నమోదుపైనే ఆధారపడి ఉంటుందని గ్రహించిన కాంగ్రెస్, రెండు నియోజకవర్గాల పరిధిలో దాదాపు 7 లక్షల మంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. యువతను, కొత్తగా డిగ్రీలు పూర్తి చేసిన ఓటర్లను డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చేర్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతోంది. శాసనసభ్యులు , పార్లమెంట్ సభ్యులు , నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, డీసీసీ అధ్యక్షులు మరియు కార్పొరేషన్ ఛైర్మన్లను క్షేత్రస్థాయిలోకి దించి ఓటర్ల నమోదు మరియు ప్రచార బాధ్యతలను అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ నాయకత్వం నిర్ణయించింది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో బీఆర్ఎస్ బల

బ్లాక్ మండే.. రూ.8 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి...

న్యూఢిల్లీ: పశ్చిమాసియా ఉద్రిక్తతలు, చమురు ధరల పెరుగుదలతో దేశీయ స్టాక్‌మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. బిఎస్ఇ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1,124 పాయిం ట్లు నష్టపోగా, ఆఖరికి ఇక నిఫ్టీ పాయింట్ల దిగువకు పడిపోయింది. ఇది 360 పాయింట్ల నష్టంతో 22,800 పాయింట్లకు చేరింది. ఈ పతనం వల్ల ఇన్వెస్టర్లు దాదాపు రూ.8 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు.

బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ ఆఖరికి రూ.474 లక్షల కోట్లకు పడిపోయింది. ఇది శుక్రవారం మార్కెట్ ముగిసే సమయానికి రూ.482 లక్షల కోట్లుగా ఉంది.

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఏకదాటిగా పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బారెల్ 107 డాలర్లు దాటింది. మరోవైపు అమెరికా 10 ఏళ్ల బాండ్ ఈల్డ్ పెరగడం, రూపాయి విలువ క్షీణించడం భారతీయ మార్కెట్ల నష్టాలకు కారణమయ్యాయి. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎస్‌బిఐ, ఎల్ అండ్ టి, పవర్ గ్రిడ్ వంటి దిగ్గజ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. అంతర్జాతీయంగా ఆర్థిక ఒత్తిళ్లు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, క్రూడ్ ఆయిల్ రేట్ల ఆందోళనల వల్లే ఈ అమ్మకాల ఒత్తిడి పెరిగిందని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాల షేర్ల పతనం మార్కెట్‌ను దెబ్బతీసింది.

పతనానికి 3 ప్రధాన కారణాలు అమెరికా–ఇరాన్ ఒప్పందం ఆలస్యమవ్వడం, రష్యా–ఉక్రెయిన్ ఘర్షణలు పెరగడం అంతర్జాతీయ మార్కెట్లపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. హర్మూజ్ జలసంధి వివాదంతో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 107 డాలర్లను దాటింది.

ఈ పతనం వల్ల ఇన్వెస్టర్లు దాదాపు రూ.8 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ ఆఖరికి రూ.474 లక్షల కోట్లకు పడిపోయింది. ఇది శుక్రవారం మార్కెట్ ముగిసే సమయానికి రూ.482 లక్షల కోట్లుగా ఉంది.ఈ పరిస్థితి భారత్‌లో దిగుమతి బిల్లులు, ద్రవ్యోల్బణాన్ని పెంచి, రూపాయి క్షీణతతో పాటు మార్కెట్‌ను దెబ్బతీస్తోంది.



ఆగస్టు చివరినాటికి కేంద్ర ద్రవ్యలోటు 41.9 శాతం

న్యూఢిల్లీ : ఆగస్టు చివరి నాటికి కేంద్ర ప్రభుత్వ ద్రవ్య లోటు వార్షిక లక్ష్యంలో 41.9 శాతానికి అంటే రూ.7.10 లక్షల కోట్లకు చేరింది. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సిజిఎ) ఈ గణాంకాలను విడుదల చేసింది. గతేడాది ఇదే సమయంలో ఈ లోటు 38.1 శాతంగా ఉంది. 202627లో మొత్తం ఆదాయం రూ.8.38 లక్షల కోట్లు దాటగా, ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు రూ.20.78 లక్షల కోట్లుగా ఉంది. కాగా ఈ ఏడాది జిడిపిలో ద్రవ్య లోటును 4.3 శాతానికి అంటే రూ.16.96 లక్షల కోట్లకు పరిమితం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంది. గతేడాది ఇదే సమయంలో ఈ లోటు 38.1 శాతంగా ఉంది. 202627లో మొత్తం ఆదాయం రూ.8.38 లక్షల కోట్లు దాటగా, ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు రూ.20.78 లక్షల కోట్లుగా ఉంది.



అత్యంత చౌకైన అడ్వెంచర్ బైక్‌లు ఇవే



తక్కువ బడ్జెట్‌లో అడ్వెంచర్ బైక్ కొనాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే మీకో గుడ్ న్యూస్! భారత ఆటో మొబైల్ మార్కెట్లో అనేక బైక్‌ల కంపెనీలు తక్కువ ధరకే అడ్వెంచర్ మోటార్ సైకిళ్లను అందిస్తున్నాయి. వీటిలో హీరో, హోండా, కవాసకి, సుజుకి బైక్స్ ఉండటం విశేషం. ఇవి గుంతలు, బ్యాడ్ రోడ్లను ఇవి సులభంగా ఎదుర్కొంటాయి. సుదూర ప్రయాణాలలో బైక్ నడపడాన్ని ఇష్టపడితే ఈ బైక్స్ ఎంతో సహాయపడుతాయి. మరి మార్కెట్లో లభించే అత్యంత చౌకైన 5 అడ్వెంచర్ బైక్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

హీరో ఎక్స్‌పల్స్ 200 4ఎ భారతదేశంలో అత్యంత సరసమైన, ప్రజాదరణ పొందిన ఆఫ్-రోడ్ బైక్ ఇది. అడ్వెంచర్ రైడింగ్‌ను ఇప్పుడే ప్రారంభిస్తుంటే ఈ బైక్ సరైన ఎంపిక. ఇది లాంగ్ సస్పెన్షన్ ట్రావెల్, 220ఎఎ గ్రౌండ్ క్లియరెన్స్, డిజిటల్ మీటర్‌లో బ్లూటూత్ కనెక్టివిటీ వంటి ఫీచర్లను అందిస్తుంది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ.1.48 లక్షల నుండి రూ.1.72 లక్షల మధ్య ఉంటుంది. హోండా జడీ200శ వారాంతాల్లో సుదూర ప్రయాణాలు చేసే వారి కోసం ఈ బైక్ అద్భుతంగా ఉంటుంది. ఇందులో 184.4ఎఇ ఇంజన్ అందించారు. మస్కులర్ మరియు స్పోర్టీ-ూణఎ లుక్, సౌకర్యవంతంగా ఉండే సీటింగ్,-ూదీూ ఉన్నాయి. దీనికి విండ్‌స్క్రీన్ కూడా ఉంది. దీని ధర రూ.1.47 లక్షల నుండి రూ.1.55 లక్షల మధ్య (ఎక్స్-షోరూమ్) ఉంటుంది. ఈ బైక్ హైవే, ఆఫ్-రోడ్ డ్రైవింగ్ రెండింటికీ అనుకూలంగా ఉంటుంది. ఇందులో 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో కూడిన 210ఎఇ లిక్విడ్-కూల్డ్ ఇంజన్ ఉంది. ఇందులో కొత్త ఒఖీ డిజిటల్ కన్సోల్,-ూదీూ మోడ్‌లు కూడా ఉన్నాయి. ఈ బైక్ ఎక్స్-షోరూమ్ ధర రూ.1.66 లక్షల నుండి రూ.1.75 లక్షల మధ్య ఉంటుంది. కవాసకి ఖూశ230 ఈ కవాసకి బైక్ చాలా తేలికగా, దృఢంగా ఉంటుంది. ఇది ప్రత్యేకంగా కఠినమైన రోడ్లు, గుంతలుపై ప్రయాణించడానికి రూపొందించబడింది. ఇది 233ఎఇ ఇంజన్‌తో పనిచేస్తుంది.

ఈ బైక్ ఎక్స్-షోరూమ్ ధర రూ.1.84 లక్షల నుండి ప్రారంభమవుతుంది. సుజుకి వి-స్ట్రోమ్ ూశ ఈ సుజుకి బైక్ హైవే టూరింగ్, తేలికపాటి ఆఫ్-రోడింగ్ రెండింటికీ అనువైనది. ఇందులో 249ఎఇ ఇంజన్, విశాలమైన- సౌకర్యవంతమైన సీటు, ఇంకా టర్న్-బై-టర్న్ నావిగేషన్, కాల్/ూమీ అలర్ట్‌లతో కూడిన సుజుకి కనెక్ట్ యాప్ ఉన్నాయి. ఈ బైక్ ఎక్స్-షోరూమ్ ధరలు రూ. 211,600 నుండి ప్రారంభమవుతాయి.

ఏఐ దెబ్బకు రూ.1.7 లక్షల కోట్ల ఐటీ వ్యాపారం పోయేనా?



గూగుల్, మెటా ఔట్‌సోర్సింగ్ తగ్గిస్తే భారత ఐటీపై ప్రభావం.. హైటెక్ రంగమే ముందుగా దెబ్బతినే అవకాశం బెంగళూరు:ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) వినియోగం పెరుగుతున్న కొద్దీ భారత ఐటీ పరిశ్రమకు కొత్త సవాలు ఎదురవుతోంది. గూగుల్, మెటా వంటి బిగ్‌టెక్ సంస్థలు ఐటీ ఔట్‌సోర్సింగ్ ప్రాజెక్టులను తగ్గిస్తున్నాయి. ఈ ధోరణి మరిన్ని రంగాలకు విస్తరిస్తే భారత ఐటీ సంస్థలు ఏటా 20 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.7 లక్షల కోట్లు) వరకు ఆదాయాన్ని కోల్పోయే అవకాశం ఉందని నిపుణుల అంచనా. ప్రస్తుతం భారత ఐటీ సేవల ఆదాయం సుమారు 149 బిలియన్ డాలర్లు. ఇందులో 80--100 బిలియన్ డాలర్లు ఔట్‌సోర్సింగ్ ద్వారా వస్తున్నాయి. మొత్తం దేశీయ ఐటీ పరిశ్రమ పరిమాణం సుమారు 315 బిలియన్ డాలర్లుగా ఉంది.హైటెక్ రంగమే ముందుగా...ఏఐ సామర్థ్యాలను వేగంగా పెంచుకున్న బిగ్‌టెక్ సంస్థలు ఇప్పటికే కొన్ని కాంట్రాక్టు పనులను తగ్గిస్తున్నాయి.సాధారణ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, టెస్టింగ్, సపోర్ట్ వంటి పనుల్లో ఏఐ వినియోగం పెరగడంతో బయటి సంస్థలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతోంది. అందుకే భారత ఐటీ పరిశ్రమలో హైటెక్ విభాగమే మొదట ప్రభావితమయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. తర్వాత బ్యాంకింగ్, రిటైల్, తయారీ, ఆరోగ్య రంగాలకు కూడా ఈ ధోరణి విస్తరించవచ్చని అంచనా. 15--20 శాతం పని తగ్గితే?..ఒక సంస్థ తన ఔట్‌సోర్సింగ్ పనిలో 15--20 శాతం వరకు ఏఐతో చేయగలిగితే, అదే మేరకు బయట సంస్థలకు ఇచ్చే పనిని తగ్గించుకునే అవకాశం ఉంటుంది. ఇది భారత ఐటీ కంపెనీల ఆదాయం పైనే కాకుండా కొత్త నియామకాలు, ఉద్యోగాల వృద్ధి, ప్రాజెక్టుల సంఖ్య పైనా ప్రభావం చూపవచ్చు. కాకపోతే.. ఏఐ రంగంలో భారత కంపెనీలు బలం పుంజుకుంటే ఈ సంక్షోభమే సరికొత్త అవకాశంగా మారుతుంది.

డిసెంబర్‌లో కాకాకోలా ఇండియా ఐపిఒ?



న్యూఢిల్లీ : కొకాకోలా తన భారతీయ బాట్లింగ్ యూనిట్ అయిన హిందూస్థాన్ కొకాకోలా బెవరేజెస్ ఐపిఒ కోసం డిసెంబర్‌లో ముసాయిదా పత్రాలను దాఖలు చేయాలని భావిస్తోంది. కంపె నీ వర్గాల సమాచారం ప్రకారం,

ఈ ఐపిఒ ద్వా రా 1 బిలియన్ డాలర్లు (రూ. 8,300 కోట్లు) సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సంస్థ విలువను 10 బిలియన్ డాలర్లుగా అంచనా వేస్తున్నారు.కంపె నీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ ఐపిఒ ద్వా రా 1 బిలియన్ డాలర్లు (రూ. 8,300 కోట్లు) సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిలో ఎక్కువగా ప్రస్తుత ఇన్వెస్టర్ల వాటాల విక్రయాలే ఉంటాయి.

హిందాల్కో లాభంలో 75% వృద్ధి...

ఆదిత్య బిర్లా గ్రూప్ సంస్థ హిందాల్కో ఇండస్ట్రీస్, ఏప్రిల్-జూన్‌లో రూ.7,013 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2025-26 ఇదే కాల లాభం రూ.4,004 కోట్లతో పోలిస్తే ఇది 75% ఎక్కువ. అన్ని వ్యాపార విభాగాల్లో మంచి పనితీరు సాధించామని కంపెనీ తెలిపింది. మొత్తం ఆదాయం రూ.64,834 కోట్ల నుంచి 32% వృద్ధి చెంది రూ.85,882 కోట్లుగా నమోదైంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో అల్యూమినియం అప్‌స్ట్రీమ్ విభాగ ఆదాయం రూ.13,403 కోట్లుగా, రాగి విభాగ ఆదాయం రూ.17,232 కోట్లుగా ఉంది. కంపెనీ అనుబంధ సంస్థ నొవెలిస్ ఆదాయం రూ.54,763 కోట్లకు చేరింది. ఏకీకృత ఎబిటా గతేడాదితో పోలిస్తే 37% పెరిగి రూ.14,989 కోట్లుగా నమోదైంది. అల్యూమినియం అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్, రాగి, నొవెలిస్ వ్యాపారాలు అత్యధిక త్రైమాసిక ఎబిటా సాధించాయి. రూ.50,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళికలు: కంపెనీ ఉత్పత్తి సామర్థ్యాలను పెంచేందుకు రూ.50,000 కోట్లతో మూలధన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు హిందాల్కో ఎండీ సతీశ్ పాయ్ తెలిపారు. వీటితో అల్యూమినా, అల్యూమినియం, రాగి అప్‌స్ట్రీమ్ సామర్థ్యాలను పెంచడంతో పాటు వాల్యూ-యాడెడ్ డౌన్‌స్ట్రీమ్ ప్రాజెక్టులను విస్తరించనున్నారు.

మొత్తం ఆదాయం రూ.64,834 కోట్ల నుంచి 32% వృద్ధి చెంది రూ.85,882 కోట్లుగా నమోదైంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో అల్యూమినియం అప్‌స్ట్రీమ్ విభాగ ఆదాయం రూ.13,403 కోట్లుగా, రాగి విభాగ ఆదాయం రూ.17,232 కోట్లుగా ఉంది. కంపెనీ అనుబంధ సంస్థ నొవెలిస్ ఆదాయం రూ.54,763 కోట్లకు చేరింది. ఏకీకృత ఎబిటా గతేడాదితో పోలిస్తే 37% పెరిగి రూ.14,989 కోట్లుగా నమోదైంది.

ఒప్పో కె14 ప్లస్ లాంచ్



ఒప్పో సంస్థ కొత్తగా కె14 ప్లస్ ఫోన్‌ను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. దీని ప్రారంభ ధర రూ. 29,999 కాగా, బ్యాంక్ ఆఫర్లతో రూ. 25,999 కే లభిస్తుంది.

దీనిలో 8000ఎంఎహెచ్ బ్యాటరీ, 50ఎంపి కెమెరా, ప్రాసెసర్, కూలింగ్ వ్యవస్థ ఉన్నాయి. వినియోగదారుల రోజువారీ అవసరాలకు తగినట్లుగా సాంకేతికతతో ఈ పరికరాన్ని నిర్మించామని కంపెనీ ప్రతినిధి గోల్డీ పట్నాయక్ పేర్కొన్నారు. ఈ నెల 8 నుండి అమ్మకాలు ప్రారంభమవుతాయి.

భారత్‌లోకి యాపిల్ పే..!



బిజినెస్ డెస్క్: ప్రముఖ టెక్ సంస్థ యాపిల్ తన యాపిల్ పే సేవలను ఎట్టకేలకు భారత మార్కెట్లోకి తీసుకొచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ప్రారంభమైన 12ఏళ్ల తర్వాత కంపెనీ ఈ సేవలను భారత్‌లో ప్రవేశపెట్టింది. ఈ సరికొత్త ప్రయాణంలో తొలి భాగస్వామిగా యాక్సిస్ బ్యాంక్ నిలిచింది. ప్రారంభంలో భాగంగా ఆ బ్యాంక్ జారీ చేసిన వీసా, మాస్టర్‌కార్డ్ క్రెడిట్ కార్డులను వినియోగించే వారికి మాత్రమే ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు తమ క్రెడిట్ కార్డులను ఐఫోన్ వాలెట్‌కు అనుసంధానించుకోవాలి.ఎన్ఎఫ్‌సి సదుపాయం కలిగిన పాయింట్ ఆఫ్ సేల్ యంత్రాల వద్ద ఐఫోన్ లేదా యాపిల్ వాచ్‌తో ట్యాప్ చేసి చాలా సులభంగా చెల్లింపులు చేయవచ్చు. లావాదేవీల రక్షణ కోసం ఫేస్ ఐడి, టచ్ ఐడి లేదా పాస్‌కోడ్ ధ్రువీకరణ తప్పనిసరి చేశారు. యాప్స్, వెబ్‌సైట్లలోనూ ఈ సేవలు ఉపయోగపడతాయి.

ఏడాదికి ఒక్కసారైనా జ్వరం రావాలంటారు ఎందుకు?



వర్షాకాలంలో జ్వరాలు సర్వసాధారణం. అయితే, స్వల్ప జ్వరం తరచుగా శరీర రోగనిరోధక వ్యవస్థ ఇన్‌ఫెక్షన్‌తో పోరాడుతోందనడానికి సంకేతం. ఇది రోగకారక క్రిముల పెరుగుదలను తగ్గించి, రోగనిరోధక కణాలను చురుకుగా చేస్తుంది. కానీ, అధిక జ్వరం లేదా ఎక్కువ రోజులు కొనసాగితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం. ఇది వర్షాకాలం.. అంటే జ్వరాల సీజన్. వాతావరణ మార్పు, వర్షాలు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి.. ఇలా కారణం ఏదైనా ఈ కాలంలోనే చాలా మంది అనారోగ్యానికి గురవుతుంటారు. ఎక్కువమంది జ్వరంతో బాధపడతారు. అయితే మన పెద్దలు కనీసం ఏడాదికి ఒక్కసారైన జ్వరం రావాలని అంటూ ఉంటారు.

ఈ మాట మీరు కూడా వినే ఉంటారు. వాళ్లు అలా ఎందుకు అంటారు? దాని వెనుక కారణాలు ఏంటి? జ్వరం వస్తే మంచిదేనా? ఇలాంటి ఆసక్తికర విషయాలు ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. చాలా మందికి జ్వరం అంటే కేవలం అనారోగ్యానికి సిగ్నల్ అనుకుంటారు కానీ నార్మల్ ఫీవర్ వస్తే మన బాడీ ఇన్‌ఫెక్షన్‌తో పోరాడేందుకు ఉపయోగించే సహజ రక్షణ వ్యవస్థలో భాగంగా పనిచేస్తుంది. అయితే అధిక జ్వరం లేదా ఎక్కువ రోజులు కొనసాగే జ్వరం మాత్రం ప్రమాదకరమనే విషయం గుర్తుంచుకోవాలి.

రోగకారక క్రిముల పెరుగుదలను తగ్గిస్తుంది.. వైరస్‌లు, బ్యాక్టీరియాలు సాధారణ శరీర ఉష్ణోగ్రతలో వేగంగా పెరుగుతాయి. జ్వరం వల్ల ఉష్ణోగ్రత పెరగడంతో వాటి పెరుగుదల మందగించే అవకాశం ఉంటుంది.రోగనిరోధక వ్యవస్థను చురుకుగా చేస్తుంది.. జ్వరం వచ్చినప్పుడు తెల్ల రక్తకణాలు, యాంటీబాడీలు, ఇతర రోగనిరోధక కణాలు మరింత సమర్థంగా పనిచేసి ఇన్‌ఫెక్షన్‌ను ఎదుర్కొనేందుకు సహాయపడతాయి.

శరీరం పోరాడుతోందనే సంకేతం.. జ్వరం అనేది శరీరం ఇన్‌ఫెక్షన్‌ను గుర్తించి దానికి వ్యతిరేకంగా చర్యలు ప్రారంభించిందనే సూచన. కోలుకోవడాన్ని వేగవంతం చేసే అవకాశం..

కొన్ని వైరల్, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లలో స్వల్ప జ్వరం ఉండటం వల్ల శరీరం త్వరగా కోలుకునేందుకు సహాయపడుతుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే జ్వరం వస్తే మంచిదే కదా అని జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యంగా ఉండటం మంచిది కాదు. 103ఓఈ (39.4ఓఅ) లేదా అంతకంటే ఎక్కువ జ్వరం ఉన్నా, జ్వరం 2– 3 రోజులకంటే ఎక్కువ కొనసాగినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన తలనొప్పి, మూర్ఛ, గందరగోళం వంటి లక్షణాలు కనిపించినా, చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు లేదా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి జ్వరం వస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. ఒక్క విషయం.. జ్వరం అనేది వ్యాధి కాదు.

ఎంటల్లో వాడే ఆ పదార్థాలతోనే ముప్పు!



మన శరీరంలోని మలినాలను, వ్యర్థ పదార్థాలను వడకట్టి రక్తాన్ని శుద్ధి చేసే అత్యంత కీలకమైన అవయవాలు 'కిడ్నీలు'. అయితే, ప్రస్తుత కాలంలో చాలా మందిని వేధిస్తున్న అతిపెద్ద ఆరోగ్య సమస్యల్లో 'కిడ్నీలో రాళ్లు' ఏర్పడటం ఒకటి. కిడ్నీలో రాళ్లు వస్తే వచ్చే ఆ నరకప్రాయమైన నొప్పిని భరించడం ఎవరి తరమూ కాదు. సాధారణంగా నీళ్లు తక్కువగా తాగడం వల్లే కిడ్నీలో రాళ్లు వస్తాయని చాలా మంది భావిస్తారు. అంతర్జాతీయ వైద్య నివేదికల ప్రకారం.. మనం రోజువారీ ఆహారంలో తీసుకునే కొన్ని ఆరోగ్యకరమైన పదార్థాలను అతిగా తినడం వల్ల కూడా కిడ్నీలలో క్యాల్షియం ఆక్సలేట్ స్ఫటికాలు పేరుకుపోయి రాళ్లుగా మారుతాయట. మరి అతిగా తింటే కిడ్నీలను ప్రమాదంలోకి నెట్టేసే ఆ ఆహార పదార్థాలు ఏంటో ఇప్పుడు పూర్తి వివరంగా తెలుసుకుందాం.

పాలకూర ఆరోగ్యానికి ఎంతో మంచిదే అయినప్పటికీ, ఇందులో 'ఆక్సలేట్' అనే సమ్మేళనాలు చాలా ఎక్కువగా ఉంటాయి. అలాగే టమోటా గింజలలో కూడా ఆక్సలేట్లు ఉంటాయి. మనం వీటిని మితిమీరి తీసుకున్నప్పుడు, ఆ ఆక్సలేట్లు శరీరంలోని క్యాల్షియంతో కలిసి 'క్యాల్షియం ఆక్సలేట్' రాళ్లుగా మారుతాయి. కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు పాలకూర, టమోటాలను పరిమితంగానే తీసుకోవాలి. మన కూరల్లో వాడే ఉప్పు (సోడియం) కిడ్నీలకు పెద్ద శత్రువు. చిప్స్, పచ్చళ్లు, ఫాస్ట్ ఫుడ్స్ మరియు ప్యాక్ చేసిన ఆహారాలలో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. శరీరంలో సోడియం శాతం పెరిగినప్పుడు, అది మూత్రం ద్వారా ఎక్కువ క్యాల్షియం బయటకు వెళ్లేలా చేస్తుంది. ఈ క్యాల్షియం కిడ్నీలలో పేరుకుపోయి సులభంగా రాళ్లుగా మారుతుంది. మటన్, చికెన్, గుడ్లు వంటి జంతు ప్రోటీన్లను ప్రతిరోజూ అతిగా తినడం వల్ల శరీరంలో 'యూరిక్ యాసిడ్' స్థాయిలు విపరీతంగా పెరుగుతాయి. యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు మూత్రం ఆమ్లత్వంగా మారి, కిడ్నీలలో యూరిక్ యాసిడ్ రాళ్లు మరియు క్యాల్షియం రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని డబుల్ చేస్తుంది.

జ్యూస్‌లలో 'ఫ్రక్టోజ్' చక్కెరలు, 'ఫాస్ఫారిక్ యాసిడ్' ఎక్కువగా ఉంటాయి. ఇవి మూత్రంలోని ఖనిజాల సమతుల్యతను దెబ్బతీస్తాయి. వారానికి రెండు మూడు సార్ల కంటే ఎక్కువగా సాఫ్ట్ డ్రింక్స్ తాగే వారిలో కిడ్నీ స్టోన్స్ వచ్చే అవకాశం 23% ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. రోజుకు కనీసం 3 నుండి 4 లీటర్ల మంచి నీటిని ఖచ్చితంగా తాగాలి. నీరు ఎక్కువగా తాగడం వల్ల కిడ్నీలలోని వ్యర్థాలు ఎప్పటికప్పుడు కొట్టుకుపోతాయి.

వాడే జీలకర్ర అసలైనదేనా?..

వంటకాలలో ఉపయోగించే జీలకర్ర విషయంలో కూడా కల్తీ ముప్పు పెరుగుతోంది. మార్కెట్లో నకిలీ లేదా కృత్రిమ రంగులు కలిపిన జీలకర్ర విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కల్తీ జీలకర్ర వంటకాల రుచిని తగ్గించడమే కాకుండా ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. మన వంటకాలలో జీలకర్రకు ప్రత్యేక స్థానం ఉంది. కూరలు, పప్పులు, మసాలా వంటకాలతో పాటు ఆయుర్వేద కషాయాలు, ఆరోగ్య పానీయాల్లో కూడా జీలకర్రను విరివిగా ఉపయోగిస్తారు. అయితే ఇటీవల కాలంలో మార్కెట్లో కల్తీ ఆహార పదార్థాల సంఖ్య పెరుగుతుండటంతో నకిలీ లేదా కృత్రిమ రంగులు కలిపిన జీలకర్ర విక్రయాలు కూడా అధికమయ్యాయి. ఇలాంటి కల్తీ జీలకర్ర వంటకాల రుచిని తగ్గించడమే కాకుండా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది.

అందుకే జీలకర్ర కొనుగోలు చేసే ముందు దాని స్వచ్ఛతను గుర్తించడం ఎంతో ముఖ్యం. అసలైన జీలకర్రకు ప్రత్యేకమైన ఘాటైన సహజ సువాసన ఉంటుంది. గింజలను చేతిలో తీసుకుని వాసన చూసినప్పుడు బలమైన సుగంధం వస్తుంది. కానీ నకిలీ లేదా నాణ్యతలేని జీలకర్రలో సువాసన తక్కువగా ఉండటం లేదా రసాయనాల వాసన రావడం గమనించవచ్చు. అలాగే అసలైన జీలకర్ర గింజలు సాధారణంగా గోధుమ రంగులో ఒకే ఆకారంలో ఉంటాయి. కల్తీ జీలకర్ర గింజలు అసమాన



ఆకారంలో ఉండటంతో పాటు మరీ ముదురు రంగులో కనిపించే అవకాశం ఉంది. జీలకర్ర నాణ్యతను తెలుసుకునేందుకు ఇంట్లోనే ఒక సులభమైన పరీక్ష చేయవచ్చు. ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా జీలకర్ర వేసి కొద్దిసేపు ఉంచాలి. స్వచ్ఛమైన జీలకర్ర బరువుగా ఉండటంతో సాధారణంగా అడుగునకు చేరుతుంది. కానీ మట్టి, ఇసుక లేదా ఇతర కల్తీ పదార్థాలు కలిపి ఉంటే అవి నీటి పైభాగంలో తేలిపోతాయి. అలాగే జీలకర్ర వేసిన వెంటనే నీటి రంగు మారితే, దానిలో కృత్రిమ రంగులు కలిపి ఉండే అవకాశం ఉందని అర్థం.

బలాన్నిచ్చే క్యారెట్ మిల్క్ షేక్



చాలా వరకు ప్రతి ఒక్కరూ మామిడి మిల్క్ షేక్, అరటి పండు మిల్క్ షేక్‌లను ఎక్కువగా తాగుతుంటారు. కానీ క్యారెట్‌తో మిల్క్ షేక్ చేసి తాగితే రుచి అదిరిపోతుందంట. కాగా, ఇప్పుడు మనం క్యారెట్ మిల్క్ షేక్ చాలా సులభంగా ఎలా చేయాలో చూసేద్దాం. కావాల్సిన పదార్థాలు : క్యారెట్ మిల్క్ షేక్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో విటమిన్స్ పుష్కలంగా ఉండటమే కాకుండా,వీటిలోనే తురిమిన క్యారెట్ కూడా వేసుకోవాలి. మంచిగా మిక్సీ పట్టుకోవాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు కప్పు పాలు తీసుకోవాలి. స్టవ్ ఆన్ చేసి, పాన్ పెట్టాలి. అందులో పాలు పోసి, పాలు చాలా చిక్కగా, వచ్చే వరకు కలుపుతూ ఉండాలి. ఇది చక్కటి పేస్ట్ వచ్చే వరకు లో ఫ్లేమ్ మంటపై పాలు పోసి మరగబెట్టుకోవాలి.

ఒటిటి ఎంట్రీకి రెడీ అయిన సుమంత్ మూవీ.. స్ట్రీమింగ్ ఎక్కడంటే..?



సుమంత్ హీరోగా సంతోశ్ జాగర్లపూడి తెరకెక్కించిన సోషియో ఫాంటసీ మూవీ 'మహేంద్రగిరి వారాహి'. గత నెలలో థియేటర్లలో విడుదలైన ఈ మూవీ ప్రేక్షకులకు మంచి థ్రిల్‌ను పంచింది. సుమంత్ నటన, విరామ ఘట్టాలు, క్లైమాక్స్ సినిమాలో హైలైట్‌గా నిలిచాయి. ఇప్పుడు ఈ సినిమా ఒటిటి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ప్రముఖ ఒటిటి వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అక్టోబర్ 2వ తేదీ నుంచిఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఇది అందుబాటులో ఉండనంది.

"నమ్మి మోసపోయా".. మోహన్‌బాబు సంచలన వ్యాఖ్యలు!



నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన సనిమా 'ది ప్యారడైజ్'. కొన్ని రోజుల క్రితం విడుదలైన ఈ సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చింది. అయినప్పటికీ కలెక్షన్ల పరంగా సినిమా సక్సెస్‌ని సాధించింది. ఇక ఈ సినిమాలో సీనియర్ నటుడు మోహన్‌బాబు శిఖంజా మాలిక్ అనే పాత్రలో నటించారు. ప్రతినాయకుడిగా ఆ నటన వేరే లెవటల్‌లో ఉంది. అయితే ఓ విషయంలో దర్శకుడు శ్రీకాంత్ తనని మోసం చేశాడని మోహన్ బాబు తెలిపారు. తన పాత్రకు హీరోయిన్ ఉంటుందని శ్రీకాంత్ చెప్పారని.. కానీ, షూటింగ్ ప్రారంభం అయ్యాక మాట మార్చాడని పేర్కొన్నారు. "శ్రీకాంత్ నా దగ్గరకు కథ చెప్పడానికి వచ్చినప్పుడు. నాకు భార్య పాత్ర ఉంటుందని చెప్పాడు. మా ఇద్దరి మీద వచ్చే సీన్లు కూడా వివరించాడు. ఆ పాత్రలో పాత హీరోయిన్లు వద్దని కొత్త వాళ్లను తీసుకోవాలని నేను సూచించా. అతడు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఆ తర్వాత షూటింగ్ మొదలై ఓ షెడ్యూల్ కూడా పూర్తయింది. కానీ నా భార్య పాత్రకు సంబంధించిన సీన్లేవీ తీయలేదు. అప్పుడు శ్రీకాంత్‌ను పిలిచి అడిగితే.. 'చావు కబురు చల్లగా' అన్నట్లు అసలు విషయం బయటపెట్టాడు. ముందు అనుకున్న సీన్లు మారిపోయాయని, అందుకే ఇందులో భార్య పాత్ర ఉండదన చెప్పాడు" అని మోహన్‌బాబు వివరించారు. ఆయన మాటలకు నాని, శ్రీకాంత్ నవ్వేశారు.

అనుకున్న సమాయానికే

'కింగ్ 100'...



కింగ్ నాగార్జున ప్రతిష్టాత్మక 100వ సినిమా 'కింగ్ 100'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ఈ సినిమా విడుదల తేదీని ఇప్పటికే ప్రకటించారు. డిసెంబర్ 24న సినిమాను క్రిస్మస్ కానుకగా విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు షూటింగ్ విషయమై ఎలాంటి అప్‌డేట్ లేదు. నాగార్జున బర్త్‌డే సందర్భంగా సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. దాంతో ఇంత తక్కువ సమయంలోనే సినిమా పూర్తవుతుందా అనే అనుమానాలు కొందరిలో ఉన్నాయి.

కానీ తాజా సమాచారం ప్రకారం సినిమా విడుదల విషయంలో ఎలాంటి మార్పు ఉండదట. సినిమాను ఇటీవల నాగార్జున బర్త్‌డే సందర్భంగా ప్రకటించినప్పటికీ సినిమా షూటింగ్ ప్రారంభమై చాలా కాలం అయిందట. సినిమాను ప్రకటించే సమయానికి షూటింగ్ దాదాపుగా సగం పూర్తయిందని తెలిసింది. ఇక నవంబర్‌లోనే మొత్తం షూటింగ్‌ను పూర్తి చేసి డిసెంబర్ మొదటి వారం వరకు ఫస్ట్ కాపీని రెడీ చేసే విధంగా దర్శకుడు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. డిసెంబర్ 24న సినిమాను క్రిస్మస్ కానుకగా విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు షూటింగ్ విషయమై ఎలాంటి అప్‌డేట్ లేదు. నాగార్జున బర్త్‌డే సందర్భంగా సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. దాంతో ఇంత తక్కువ సమయంలోనే సినిమా పూర్తవుతుందా అనే అనుమానాలు కొందరిలో ఉన్నాయి. కానీ తాజా సమాచారం ప్రకారం సినిమా విడుదల విషయంలో ఎలాంటి మార్పు ఉండదట. సినిమాను ఇటీవల నాగార్జున బర్త్‌డే సందర్భంగా ప్రకటించినప్పటికీ సినిమా షూటింగ్ ప్రారంభమై చాలా కాలం అయిందట.

కాజల్ అగర్వాల్ 'ది ఇండియా స్టోరీ' సర్‌ప్రైజ్..



ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ నటించిన లేటెస్ట్ చిత్రం 'ది ఇండియన్ స్టోరీ: స్లో పాయిజన్ ఇన్ ప్రోగ్రెస్'. ఈ హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాలో శ్రేయస్ తల్పాడే, మురళఈ శర్మ కీలక పాత్రల్లో నటించారు. చేతన్ డికె దర్శకత్వం వహించారు. దేశంలో పెట్టిసైడ్ కంపెనీల మోసాలు, పంటల ఎరువుల్లో రసాయనాల అతి వినియోగం, వాటి వల్ల ప్రజల ఆరోగ్యంపై పడుతున్న దుష్ప్రభావాలను ఈ చిత్రంలో చూపించారు. ఈ కోర్ట్ రూమ్ డ్రామా సినిమాలో కాజల్ అడ్వకేట్ అర్చన పాత్రలో నటించారు. బహుభాషా చిత్రంగా తెరకెక్కిన ఈ సినిమా జులై 24న థియేటర్లలో విడుదలైంది. సెప్టెంబర్ 18 నుంచి జియో హాట్‌స్టార్‌లో హిందీ వెర్షన్ స్ట్రీమింగ్ అవుతోంది.

స్మార్ట్‌ఫోన్లే కాపురాలను కూల్చేస్తున్నాయి..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, నేటితరం జంటల వైవాహిక జీవితాలు, మారుతున్న జీవనశైలిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నేటి డిజిటల్ యుగంలో మనుషుల మధ్య సహనం పూర్తిగా తగ్గిపోయిందని, ఒకరినొకరు అర్థం చేసుకునే టైమ్ ఇవ్వకుండా చిన్న చిన్న కారణాలకే విడిపోవడానికి సిద్ధపడుతుండటం బాధాకరమని కాజల్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ల వాడకం మితిమీరిపోవడం భార్యాభర్తల బంధాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని చెప్పారు. పక్కనే ఉన్న భాగస్వామితో మాట్లాడుకోవడం మానేసి, డిన్నర్ డేట్స్‌కి వెళ్లినా కూడా చేతుల్లో ఫోన్లు పట్టుకుని గంటల తరబడి సోషల్ మీడియాలో స్క్రోలింగ్ చేయడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. భార్యాభర్తల మధ్య ఓపెన్ కమ్యూనికేషన్ లేకపోవడం, ఎదుటివారి అభిప్రాయాలను వినే ఓపిక లేకపోవడం వల్లే బంధాలు బలహీనపడికోర్టుల వరకు వెళ్లాల్సి వస్తోందని హెచ్చరించారు. స్మార్ట్‌ఫోన్లే చాలామంది కాపురాలను కూల్చేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే వైవాహిక జీవితం గురించి కూడా కాజల్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాను, తన భర్త గౌతమ్ కిచ్లూ ప్రతి వారం కచ్చితంగా ఒకరోజు డిన్నర్ కోసం బయటకు వెళ్తామని తెలిపారు. ఆ సమయంలో ఫోన్‌లను పూర్తిగా పక్కన పడేసి, కేవలం ఒకరితో ఒకరు ప్రశాంతంగా సమయాన్ని గడుపుతామని చెప్పారు. బలమైన అనుబంధానికి గాడ్జెట్లు కాకుండా, మనసు విప్పి మాట్లాడుకోవడమే అసలైన రహస్యం అని ఆమె స్పష్టం చేశారు. కాగా, కాజల్ – గౌతమ్ కిచ్లూ దంపతులు 2020లో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి ఒక కుమారుడు కూడా ఉన్నాడు. ప్రస్తుతం తల్లి అయ్యాక కూడా తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తూ, వరుస సినిమాలతో కాజల్ దూసుకుపోతున్నారు.



Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com